జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 6 సంచిక 101 | హైదరాబాద్, ఫిబ్రవరి 04 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00


# బిసిలంటే భిక్షగాళ్లు కాదు

## బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం : ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్ :కేంద్ర బడ్జెట్‌లో బడాబాబులకు పెద్దపీట వేశారని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీలకు భారీగా రాయితీలు ఇచ్చారని అన్నారు. రూ. 45 లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ. 2వేల కోట్లు మాత్రమే బీసీలకు కేటాయించడం సిగ్గుచేటన్నారు. 70 కోట్ల జనాభా ఉన్న బీసీలకు ఆ మొత్తం ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. బీసీలు దేశ సంపదలో వాటాదారులే తప్ప భిక్షగాళ్లు కాదని అన్నారు. బడ్జెట్?లో మార్పులు చేసి బీసీలకు 2 లక్షల కోట్లు కేటాయించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధంగా నియమంచిన మండల్ కమిషన్ సిఫార్సులను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్?లు ఇవ్వకుండా.. హాస్టళ్లు కేటాయించకుండా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.

## ఎనిమిదిన్నరేండ్ల స్వల్ప వ్యవధిలో దేశం నివ్వెరపోయేలా ..

# అద్భుతాలను సాధించాం

### అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ తమిళిసై



హైదరాబాద్: సంక్షేమం–అభివృద్ధి జోడుగుర్రాలుగా రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తున్నదని గవర్నర్ తమిళిసై అన్నారు. యాదాద్రి ఆలయ పునర్ నిర్మాణం ఒక చారిత్రక అద్భుతమని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాతో నూతన సచివాలయాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. నూతన సచివాలయానికి డా.బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టినందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అంబేద్కర్ ఔన్నత్యాన్ని ప్రతిఫలించేలా దేశంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహ నిర్మాణం జరుగుతున్నదని వెల్లడించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా పునర్ విభజించుకున్నామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా 9.8 లక్షల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నామని పేర్కొన్నారు.

(మిగతా 2లో..)

## కాశీనాధుని విశ్వనాదుడు అంత్యక్రియలు పూర్తి



హైదరాబాద్: సంప్రదాయాల ప్రకారం దర్శకుడు కె. విశ్వనాథ్ అంత్యక్రియలు ముగిశాయి. పంజాగుట్ట శ్మశానవాటికలో కుటుంబసభ్యులు, అభిమానులు, సినీ ప్రముఖుల సమక్షంలో అంతిమ సంస్కారాలు పూర్తయ్యాయి. కనసారిగా విశ్వనాథ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చారు. అంతకుమందు ఫిలిం చాంబర్ లో విశ్వనాథ్ పార్థీవదేహానికి అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు నివాళు లర్పించారు. అభిమానులు పెద్ద సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొని తుది వీడ్కోలు పలికారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విశ్వనాథ్.. అపోలో ఆస్పత్రి లో గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తిపేరు కాశీనాధుని విశ్వనాథ్.) గుంటూరు జిల్లా రేపల్లె మండలం పెదపులివర్రు గ్రామం ఆయన స్వస్థలం. 1930 ఫిబ్రవరి 19న కాశీనాధుని సుబ్రహ్మణ్యం, సరస్వతమ్మ దంపతులకు విశ్వనాథ్ జన్మించారు. కె.విశ్వనాథ్‌కు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు.తెలుగు చిత్ర రంగంలో విశ్వనాథ్‌ది విలక్షణ పాత్ర. తెలుగు చిత్ర పరిశ్రమకు గౌరవాన్ని తీసుకొచ్చిన ఆయన.. 50కి పైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన దర్శకత్వం వహించిన శంకరాభరణం చిత్రాన్ని కొలమానంగా తీసుకుని సినీ పరిశ్రమలో 'శంకరాభరణం' కంటే ముందు, ఆ తర్వాత చిత్రాలుగా విశ్లేషించడం ఆయన ప్రతిభకు నిదర్శనం.

## గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారు: కిషన్ రెడ్డి



హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో.. అసెంబ్లీ ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాలు చెప్పించిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేయని వివిధ కార్యక్రమాలను గొప్పగా చేసినట్లుగా చెప్పుకోవడం ప్రభుత్వ రాజకీయ దివాళా కోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. గవర్నర్ ప్రసంగంపై మొదట రాజకీయంగా అనవసర రాద్ధాంతం చేసిన ప్రభుత్వం.. కోర్టు జోక్యంతో మళ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు గవర్నర్ ప్రసంగానికి సిద్ధమైందన్నారు. ఇటీవలి కాలంలో జై తెలంగాణ నినాదాన్ని సీఎం కేసీఆర్ విస్మరించినా.. రాష్ట్ర గవర్నర్ తన ప్రసంగాన్ని జై తెలంగాణ అని చెప్పి ముగించడం రాష్ట్ర ప్రజల పట్ల ఆమెకు ఉన్న ఆదరాభిమానాలకు నిదర్శనమని కిషన్ రెడ్డి కినియాడారు.

(మిగతా 2లో..)




## రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని తహశీల్దార్ కి వినతి పత్రం



శంకరపట్నం ఫిబ్రవరి 03 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల తాసిల్దార్ కు శుక్రవారం జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం త్వరగా రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని వినతి పత్రాన్ని సమర్పించారు . ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం గొల్ల కురుమల సంక్షేమం కోసం గొర్రెల పంపిణీ పథకాన్ని మొదలుపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం రెండు విడతల్లో రెండు సంవత్సరాల్లోనే అందరికీ గొర్రెల పంపిణీ చేస్తామని మొదటి విడత విజయవంతంగా పూర్తి చేసిందని, ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు రెండో విడతను పూర్తి చేయలేదన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ వెంటనే మొదలు పెట్టి లబ్దిదారుల అకౌంట్ లో నేరుగా నగదు బదిలీ చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదవశాత్తు గొర్రెల కాపరి మరణిస్తే పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెల మేతకు ఇబ్బందులు ఎదురవుతున్నందున ప్రభుత్వ భూమిని గొర్ల కాపరుల సొసైటీ లకు అప్పగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల కొమరయ్య, కన్నెవేణి తిరుపతి, మారవేణి రాజయ్య, కేశవేణి రవిందర్, కుర్ర అయిలు కొమురయ్య, భూస అయిలయ్య, గుండవేణి అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 2026 నాటికి బుల్లెట్ ట్రైన్స్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3,:రైల్వే రంగానికి మోదీ సర్కార్ ఎంత ప్రియార్టీ ఇస్తోందో...బడ్జెట్‌ని చూస్తేనే అర్థమవుతోంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా రూ. 2.40 లక్షల కోట్లు కేటాయించింది. ఇప్పటికే వందేభారత్ ట్రైన్‌లనూ అందుబాటులోకి తీసుకొచ్చింది. త్వరలోనే వందే భారత్ మెట్రో రైళ్లనూ తీసుకురానుంది. ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ కూడా వచ్చేసింది. ప్రధాని మోదీ డ్రీమ్ ప్రాజెక్ట్ "బులెట్ ట్రైన్" ప్రాజెక్ట్ కూడా పట్టాలెక్కనుంది.. 2026 ఆగస్టు నాటికి బులెట్ ట్రైన్ భారత్‌లో అందుబాటులోకి వస్తుందని తేల్చి చెప్పారు. స్వయంగా ప్రధాని ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. జపాన్ ప్రభుత్వ సహకారంతో...2026 నాటికి బులెట్ ట్రైన్‌ను పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నట్టు వివరించారు. నిజానికి గతేడాది ఆగస్టు నాటికే ఈ ప్రాజెక్ట్ పూర్తవ్వాల్సి ఉంది. 2017లో సెప్టెంబర్ 14వ తేదీన జపాన్ ప్రధాని షింజో అబే, ప్రధాని నరేంద్ర మోదీ బులెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశారు. తొలి విడతగా...ముంబయి నుంచి అహ్మదాబాద్‌కు సర్వీస్‌లు నడపాలని నిర్ణయించారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే నాటికి అంటే...2022 ఆగస్టుకి తొలి బులెట్ ట్రైన్ అందుబాటులోకి వస్తుందని అప్పుడే హామీ ఇచ్చారు మోదీ. కానీ...ఆ లక్ష్యం నెరవేరలేదు. ఇప్పుడు రైల్వే మంత్రి ప్రకటనతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది. అయితే...బులెట్ ట్రైన్ రావడానికి మరో నాలుగేళ్లు పట్టే అవకాశముందని...ఆయన ప్రకటనతో స్పష్టమైంది. ఈ డిలే కారణంగా...ప్రాజెక్ట్ వ్యయమూ పెరిగే అవకాశ ముంది. 2015 డిసెంబర్‌లో ఈ ప్రాజెక్ట్ అప్రూవ్ అయింది. జపాన్ ప్రభుత్వం టెక్నికల్‌గా, ఫినాన్షియల్‌గా సహకారం అందిస్తామని హామీ ఇచ్చింది. అప్పట్లోనే ఈ ప్రాజెక్ట్ వ్యయాన్ని రూ. 1.08 లక్షల కోట్లుగా అంచనా వేశారు. అయితే...ఇప్పుడు ఈ ఖర్చు పెరగనుంది. జపాన్‌తో కుదిరిన ఒప్పందం ప్రకారం...ఆ దేశం భారత్‌కు మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 81% మేర రుణంగా అందిస్తుంది. ఇందుకు భారత్ 0.1% వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. "ప్రాజెక్ట్ వ్యయం, రుణ మొత్తంలో అవసరాలకు తగ్గట్టుగా ఎప్పుడైనా మార్పులు చేర్పులు ఉండొచ్చు" అని అప్పుడే ఒప్పందంలో చాలా క్లియర్‌గా రాసుకున్నారు. 50 ఏళ్లలో ఈ మొత్తం లోన్‌ని క్లియర్ చేయాల్సి ఉంటుంది. ఇలా చూస్తే...ఇప్పటి ఖర్చులకు అనుగుణంగా వ్యయం కచ్చితంగా పెరుగుతుంది. గతేడాది పార్లమెంట్‌లో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పిన వివరాల ప్రకారం చూస్తే...ఈ బులెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం మొత్తం 1396 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉంది. ఇప్పటికే 1248 హెక్టార్ల భూమిని సేకరించినట్టు చెప్పారు. ముంబయి నుంచి అహ్మదాబాద్ వరకూ మొత్తం 508 కిలోమీటర్లను కవర్ చేసేలా తొలి బులెట్ ట్రైన్ అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది కేంద్రం. ఇప్పటికే కొంత మేర సివిల్ వర్క్స్ మొదలయ్యాయి.

## గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారు: కిషన్ రెడ్డి

పాడుబడ్డ గ్రామాల రూపురేఖలు మారాయని గవర్నర్‌తో చదివించిన రాష్ట్ర ప్రభుత్వం.. గ్రామాభివృద్ధికి సర్పంచ్‌లకు బిల్లులు ఇవ్వని విషయం మరిచిందా అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను దారిమళ్లించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయడాన్ని బడ్జెట్లో ప్రస్తావించి ఉంటే బాగుండేదన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతతో అనేక మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల సభ్యులు అవిశ్వాస తీర్మానాల కోసం అధికారులకు నోటీసులు ఇస్తున్న విషయం ప్రజలకు తెలుసన్నారు. 2014 -15లో రాష్ట్ర ఆదాయం 62వేల కోట్లు ఉంటే, ప్రభుత్వ కృషితో 2021 నాటికి రూ. లక్ష 84 వేల కోట్లకు పెరిగిందని గవర్నర్‌తో చెప్పించిన ప్రభుత్వం.. 16 వేల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని దాదాపు 5 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన విషయాన్ని మరిచిందా అని ప్రశ్నించారు. రైతుబంధు నిజమైన లబ్ధిదారులకే వస్తుంటే.. ఈ ఎనిమిదేండ్లలో వేల మంది రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన నిలదీశారు. కేంద్రం నిధులతో చేపట్టిన అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుందని కిషన్ రెడ్డి విమర్శించారు. నోటిఫికేషన్లతోనే సరిపెడుతూ.. ఉద్యోగ కల్పనపై అబద్ధాలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రజలకు అవాస్తవాలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం.. రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టుల్లో అవినీతిని, నిజాం షుగర్ ఫ్యాక్టరీని మళ్లీ తెరిపిస్తామని చెప్పిన హామీని, దళితులకు ఇస్తానన్న మూడెకరాల భూమి విషయాన్ని, హైదరాబాద్ ను ఇస్తాంబుల్ చేస్తామన్న ప్రకటనను విస్మరించిన వాస్తవాలను కూడా గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రజలకు తెలియజేసి ఉంటే బాగుండేదని కిషన్ రెడ్డి సూచించారు.

# అభివృద్ధి పనుల ను త్వరితగతిన పూర్తి చేయాలి

### కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 03, ప్రజాపాలన :జిల్లాలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనుల లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమితో కలిసి జిల్లాలోని లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామంలో మన ఊరు - మన బడి కార్యక్రమం, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, చందారం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరం, మన ఊరు - మన బడి పాఠశాల పనులు, వైకుంఠధామం శ్మశానవాటిక), కంపోస్ట్ షెడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టి అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలల్లో వంటశాల, భోజనశాల, త్రాగునీరు, అదనపు గదులు, మూత్రశాలలు, విద్యుత్, బెంచీలు ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పల్లెప్రగతి కార్యక్రమంలో గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, నివాస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా పచ్చదనాన్ని ప్రోత్సహించే విధంగా పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేసి మొక్కలను నాటి సంరక్షించడం జరుగుతుందని తెలిపారు. క్రీడారంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం చేపట్టిన క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా ప్రతి నిత్యం ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఈ చెత్తలో ఉపయోగపడే వాటిని కంపోస్టు షెడ్డుకు తరలించి సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజల కంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు 2వ విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ జిల్లా పంచాయతీ అధికారి ఫణిందర్, మండల తహశిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతాలను సాధించాం

(మొదటి పేజీ తరువాయి)

కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రపంచ స్థాయి పోలీసింగ్ వ్యవస్థకు తార్కాణమన్నారు. పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామంగా మారిందని చెప్పారు. ప్రపంచస్థాయి సంస్థలకు గమ్యస్థానమైందని వెల్లడించారు. ఐటీ రంగంలో మేటిగా తెలంగాణ ప్రగతిపథంలో పరుగులు పెడుతున్నదని చెప్పారు. పర్యవరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుదలలో ప్రపంచవ్యాప్త ప్రశంసలు అందుకుంటున్నామన్నారు. ఆదర్శవంతమైన పరిస్థితికి చేర్చే క్రమంలో ప్రభుత్వం అనేక సవాళ్లను దీటుగా ఎదుర్కొన్నదని చెప్పారు. ఎనిమిదిన్నరేండ్ల స్వల్ప వ్యవధిలో దేశం నివ్వెరపోయే అద్భుతాలను సాధించామన్నారు. అత్యంత బలీయమైన ఆర్థిక శక్తిగా ఎదిగామన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ రూపొందిందన్నారు. అన్నిరంగాల్లో అభివృద్ధి గతంకన్నా రెట్టింపు స్థాయిలో పెరిగిందని చెప్పారు. మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్ధరించామని చెప్పారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి కొత్త ఆయకట్టును అభివృద్ధి చేశామన్నారు. యుద్ధ ప్రాతిపదికన భారీ, మధ్యతరహా, చిన్న ప్రాజెక్టులను నిర్మించామని చెప్పారు. మూడున్నరేండ్ల రికార్డు సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేశామన్నారు. 2014-15లో 20 లక్షల ఎకరాలకే సాగునీటి సౌకర్యం ఉండగా, నేడు అది 73 లక్షల 33 వేల ఎకరాలకు పెగిందన్నారు. రైతుబంధు పథకం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిందని చెప్పారు. పంటపెట్టుబడి ఇస్తున్న రాష్ట్రం మనదేనని గర్వంగా ప్రకటిస్తున్నానని అన్నారు. రైతుబీమా రైతు కుటుంబానికి భరోసా ఇస్తుందని చెప్పారు. రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి రైతు బీమాయే నిదర్శనమన్నారు. రైతులు పండించిన ప్రతి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదని వెల్లడించారు. రాష్ట్ర జీడీపీలో 18.2 శాతం వ్యవసారంగం నుంచే వస్తున్నదని తెలిపారు.

## విధ్వంస పాలనను అద్భుతమని చెప్పించిన్రు : కోదండరాం



గవర్నర్ ప్రసంగంలో ఎనిమిదేళ్ల విధ్వంసాన్ని అద్భుతమని చూపించే ప్రయత్నం చేశారని టీజేఎస్ చీఫ్ కోదండరాం విమర్శించారు. గవర్నర్ ప్రసంగంలో రాష్ట్రం పురోగతి చెందిందని చెప్పడం బాధాకరమన్నారు. తమిళిసై స్పీచ్ లో కాళేశ్వరం పూర్తైందని పెద్ద అబద్ధం చెప్పారని కోదండరా వాపోయారు. గవర్నర్ చెప్పినట్లు ప్రాజెక్టు పూర్తైతే 16లక్షల ఎకరాలకు సాగు నీరు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. గోదావరి, కృష్ణా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్టులపై పెట్టిన ఖర్చు ప్రజలకు మేలు చేయకపోగా.. కాంట్రాక్టర్లకు మాత్రమే లబ్ధి చేకూర్చిందని అన్నారు. ఫ్లోరైడ్ పీడ వదిలిందన్న తమిళిసై మాటలు అవాస్తవమని చెప్పారు. కృష్ణా జలాల్లో వాటా పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలన్నారు. ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో చెప్పాలన్న కోదండరాం.. రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఖాళీలు ఎందుకు భర్తీ చేయడం లేదని నిలదీశారు.

## జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం



వరంగల్ :రాష్ట్రంలో మున్సిపల్ చైర్మన్లపై తిరుగుబాటు కొనసాగుతూనే ఉంది. తాజాగా జనగామ మున్సిపల్ చైర్?పర్సన్ జమునపై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టారు. 19మంది కౌన్సిలర్లు దానిపై సంతకం చేసి కలెక్టర్?కు అందజేశారు. తిరుగుబాటు చేసిన కౌన్సిలర్లలో 11 మంది బీఆర్ఎస్ కు చెందిన వారు కాగా.. 8 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్నారు. జనగామ మున్సిపాలిటీలో 30 మంది కౌన్సిలర్లు ఉండగా బీఆర్ఎస్?కు 18 మంది, కాంగ్రెస్?కు 8, బీజేపీకి నలుగుర కౌన్సిలర్లు ఉన్నారు. ఇష్యూ కేటీఆర్ వరకు వెళ్లడంతో కౌన్సిలర్లను బుజ్జగించేందుకు ఎమ్మెల్యే, అతని అనుచరులు రకరకాల ప్రయత్నాలు చేశారు. అయితే అవి ఫలించకపోవడంతో అవిశ్వాసం తీర్మానం కలెక్టర్ ఆఫీస్ కు చేరింది.

## కృష్ణా కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటులో కీలక పరిణామం




కృష్ణా కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలా.. వద్దా.. అన్న దానిపై తన అభిప్రాయం తెలిపేందుకు ఏజీ వెంకటరమణి నిరాకరించారు. గతంలో ఏపీ తరపున కేసుల్లో హాజరైనందున తన అభిప్రాయాన్ని చెప్పలేనని ఏజీ స్పష్టం చేశారు. దీంతో అభిప్రాయం కోసం ఫైల్?ను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు కేంద్రం పంపించింది. తుషార్ మెహతా అభిప్రాయం తెలుసుకున్న తరువాత కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై నిర్ణయం కేంద్రం తీసుకోనుంది. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీకి కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని తెలంగాణ డిమాండ్ చేస్తోంది. ఆ తరువాతే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును నోటిఫై చేయాలంటూ గతంలో సుప్రీం కోర్టునూ ఆశ్రయించింది. అయితే తెలంగాణ పిటిషన్ ను ఉపసంహరించుకుంటే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రం హామీ ఇవ్వడంతో రాష్ట్రం ఆ పిటిషన్ ను ఉపసంహరించుకుంది. కానీ కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని కేంద్ర న్యాయశాఖ అభిప్రాయపడింది. ప్రస్తుతం ఉన్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తోనే విచారణ చేస్తే సరిపోతుందని అభిప్రాయపడింది. న్యాయశాఖ అభిప్రాయాన్ని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు పంపించిన కేంద్రం.. ఆయన అభిప్రాయం తరువాత కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## ఎమ్మెల్సీ ఇంట్లో 4వ రోజు ఐటీ సోదాలు



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి, ఆయన బంధువులు, పీఏ నివాసాల్లో వరుసగా నాల్గో రోజు ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. ఉదయమే సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని రాజపుష్ప విల్లాస్ కు చేరుకున్న అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఐదేళ్ల ఐటీ రిటర్న్స్ తో పాటు జీఎస్టీ చెల్లింపులపైనా ఐటీశాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. రాజపుష్ప ప్రాపర్టీస్ తో పాటు వెర్టెక్స్, ముప్పా రియల్ ఎస్టేట్ సంస్థలు, వసుధ ఫార్మా కంపెనీ హెడ్ క్వార్టర్స్, డైరెక్టర్ల ఇళ్లలోనూ సోదాలు నిర్వహించారు. ముప్పా ప్రాజెక్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో ఐటీ అధికారుల తనిఖీలు చేశారు. ముప్పా మెలోడీస్ పేరుతో ముప్పా ప్రాజెక్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తెల్లాపూర్ లో భారీ ప్రాజెక్ట్ నిర్మిస్తోంది. బలగాల భద్రత మధ్య సోదాలు కొనసాగుతున్నాయి. రాజపుష్ప లైఫ్ స్టైల్ విల్లాస్ లో ఉంటున్న కంపెనీ డైరెక్టర్లు పి. శ్రీనివాస్ రెడ్డి, జయచంద్రారెడ్డి, చరణ్ రాజ్, ఎండీ మహేందర్ రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ సుజిత్ రెడ్డితో పాటు అకౌంటెంట్స్, సిబ్బంది ఇండ్లల్లో బుధవారం ఒకేసారి తనిఖీలు నిర్వహించారు. ఇదే విల్లాస్ లో ఉంటున్న వెంకట్రామిరెడ్డి ఇంట్లోనూ సోదాలు చేశారు. రాజపుష్ప ప్రాపర్టీస్ కు చెందిన దాదాపు 15 ప్రాంతాల్లో బుధవారం ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి వరకూ సోదాలు నిర్వహించారు. రియల్ ఎస్టేట్ లో రాజపుష్ప కంపెనీ పెట్టుబడులు, ఐటీ చెల్లింపులపై అధికారులు తనిఖీలు చేస్తున్నారు. రాజ్ పుష్ప పలు సంస్థలతో ల్యాండ్ డెవలప్ మెంట్ అగ్రిమెంట్లు చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో రాజపుష్పతో పాటు ముప్పా , వెర్టెక్స్ కన్ స్ట్రక్షన్స్, వసుధ ఫార్మా కంపెనీల్లోనూ సోదాలు జరిపారు.

## పోటీపై కొండామురళి క్లారిటీ



హనుమకొండ: వచ్చే ఎన్నికల్లో తమ కుటుంబసభ్యులు పోటీచేయబోయే నియోజకవర్గాలపై మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నేత కొండా మురళి క్లారిటీ ఇచ్చారు. కొండా కుటుంబం ఇద్దరు పోటీచేస్తారంటూ గత కొన్ని రోజులుగా ఊహాగానాలు వెలువడుతున్న విషయం తెలిసిందే. దీంతో ఈ వార్తలకు కొండా మురళి చెక్? పెట్టారు. ఇవాళ హన్మకొండలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొండా ఫ్యామిలీ రెండు లేదా మూడు టికెట్లు అడుగుతున్నారన్నది తప్పుడు ప్రచారమని కొట్టి పారేశారు. తాము వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచే పోటీలో ఉంటామని స్పష్టం చేశారు. వరంగల్ తూర్పులో మాజీ మంత్రి కొండా సురేఖ లేదా తన కూతురు కొండా సుష్మిత మాత్రమే పోటీలో ఉంటారని స్పష్టం చేశారు. తమకు పదవులు కొత్తేమి కాదని, కాంగ్రెస్, బీఆర్ఎస్?లో ఉన్నప్పుడు తాము పదవులు అనుభవించామని చెప్పుకొచ్చారు. తాము పార్టీ మారే ప్రసక్తే లేదని, కొండా మురళికి తగిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. కేసీఆర్ కూతురు కవిత.. తన తండ్రి తాగుడు చూసే లిక్కర్ స్కామ్?లో అడుగు పెట్టిందన్నారు. జాగృతి అనే సంస్థను స్థాపించి.. అందరికి తాగుడు నేర్పడమే లక్ష్యం గా పనిచేస్తున్నారన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కవ్వంపల్లి



శంకరపట్నం ఫిబ్రవరి 03 ప్రజాపాలన ప్రతినిధి:శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన సుద్దాల శంకరస్వామి అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని శుక్రవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, మృతుడు శంకర్ స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కేశవపట్నం గ్రామ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, వార్డు సభ్యుడు పూరెల్ల ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

### జిల్లా నూతన కలెక్టర్ నారాయణరెడ్డికి శుభాకాంక్షలు:

### ఇంద్రారెడ్డి ట్రస్ట్ ప్రెసిడెంట్ సామ ప్రభాకర్ రెడ్డి

వికారాబాద్ బ్యూరో 3 ఫిబ్రవరి ప్రజాపాలన : వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ సి నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపామని ఇంద్రారెడ్డి ట్రస్ట్ ప్రెసిడెంట్ సామ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జగన్, కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బోరెడ్డి రవీందర్ రెడ్డి అనంతగిరి పంతులు తదితరులు ఉన్నారు.

### నూతన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి శుభాకాంక్షలు



వికారాబాద్ బ్యూరో 3 ఫిబ్రవరి ప్రజా పాలన :వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ సి నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశామని నాల్గవ తరగతి ఉద్యోగ సంఘాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

### భీమన్నజాతరఉత్సవాలు



రాయికల్, ఫిబ్రవరి 03 (ప్రజా పాలన ప్రతినిధి)బీ రాయికల్ పట్టణంలో ఈ నెల 5 ఆదివారం నుండి 7 మంగళవారం వరకు భీమన్న జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నాయకులు దేవుని నర్సయ్య- నవ్య తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం పౌర్ణమి రోజు రాత్రి భీమేశ్వరస్వామి కళ్యాణం (డోలోత్సవం),సోమవారం రోజు న స్వామివారి దర్శనం ,అన్నదానం ,సాంస్కృతి కార్యక్రమాలు ,మంగళవారం రోజున భీమేశ్వరస్వామివారి రథోత్సవ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.జగిత్యాల జిల్లాలోని జగిత్యాల ,మేడిపల్లి ,కోరుట్ల ,మెట్ పెల్లి, సారంగపూర్,మల్లాపూర్ మండలాల నుండి భక్తులు హాజరవుతారని,భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో దేవుని నరసయ్య ,ఆలయ కమిటీ నిర్వాహకులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు .

### ప్రధానమంత్రి విశ్వకర్మ స్వాబిమన్ పథకాన్ని స్వాగతిస్తూ ప్రధాన మంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



కోరుట్ల, ఫిబ్రవరి 03 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పార్లమెంటు బడ్జెట్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చేతుల మీదుగా ప్రధానమంత్రి విశ్వకర్మ స్వాబిమన్ పేరుతో చేతి వృత్తిదారులకు ఒక ఆర్థిక సంక్షేమ కార్యక్రమాన్ని ప్రకటించిన సందర్భంగా విశ్వకర్మలు ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విశ్వకర్మ నాయకులు మాట్లాడుతూ చేతి వృత్తిదారులు ఆర్థికంగా ఎదుగుదలకు ప్రధానమంత్రి విశ్వకర్మ స్వాబిమన్ పథకం ఉపయోగపడుతుందని ఇంత గొప్ప పథకాన్ని అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షులు శ్రీపాద ప్రకాష్,ముమ్మడిఆంజనేయులు, వంశీ, రాజ మోహన చారి, శ్రీనివాస్, రవి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హయాంలో మున్సిపాలిటీ అభివృద్ధి జరిగింది



మధిర ఫిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ హయంలో మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని టిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేసాం అంటున్నారు ఏంటి మీ అభివృద్ధి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్లి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాట్లాడుతూ.మార్నింగ్ వాక్ పేరుతో తిరుగుతూ మధిరను అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకునే నాయకులారా ఏమి చేశారు మీరు మధిర అభివృద్ధి.ముఖ్యమంత్రి చెప్పిన 30 కోట్ల నిధులు ఎప్పుడు తీసుకు వస్తారు.గతంలో 16 కోట్ల తో అంబేద్కర్ సెంటర్ లో కేటీఆర్ గారితో శంకుస్థాపన చేసిన నిధులు ఏమి అయ్యాయి.మధిర పట్టణంలో 8 సంవత్సరాలుగా పునాదులకే పరిమితం అయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిస్థితి ఏంటి...?మధిర పట్టణం లో చిరు వ్యాపారుల 400 కోట్లు జేసీబీ లు పెట్టి తొలగించారు వాళ్ళ కుటుంబాల పరిస్థితి ఏంటి...?8 సంవత్సరాల క్రితం పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తాం అని చెప్పిన మాటలు ఎం అయినాయా..?సొంత స్థలం లో ఇళ్లు కట్టు కునే వారికి 3 లక్షలు ఇస్తాం అన్న మాట ఎం అయింది....?నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తాం అని చెప్పి 5 సంవత్సరాలు అయింది దాని సంగతి ఏంటి...?మధిర పట్టణంలో రోడ్లు మొత్తం తవ్వి గుంటలుగా చేసి ప్రజలు నడవటానికి వీలు లేకుండా చేసింది మీరు కాదా.మధిర పట్టణానికి భట్టి విక్రమార్క డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ తెస్తే దానికి నాలుగు లైట్లు పెట్టి మేము అభివృద్ధి చేసాం అని చెప్పుకుంటున్నారుమధిర కు ట్యాంక్ బండ్ కావాలని పట్టు బట్టి తెచ్చింది భట్టి విక్రమార్క గారు ఆయన తెచ్చిన పనులు చేసుకుంటూ మేమే తెచ్చాము, చేస్తున్నామని చెప్పుకుంటున్నా రు.టిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేసాం అంటున్నారు ఏంటి మీ అభివృద్ధి అని అన్నారు.ఈ సమావేశంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిధారా బాలరాజులి మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి మాజీ సర్పంచ్ లిబొమ్మకంటి హరిబాబు,లి మధిర పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు లిఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రిలి మొదలగు వారు పాల్గొన్నారు

## చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్లపై కెసిఆర్ పోరాడాలి

**ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బిసి కులాల పోరాట సమితి కన్వీనర్ కోడూరి చంద్రయ్య**



జన్నారం, ఫిబ్రవరి 03, ప్రజాపాలన: చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించుటకై ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాడాలని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బిసి కులాల పోరాట సమితి కన్వీనర్ కోడూరి చంద్రయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వసంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడం వలన వందలాది బీసీ కులాల వారు ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా ఎదగలేక పోతునరన్నారు. గత 75 ఏళ్లుగా పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ బిజెపి పార్టీల స్వార్థ సంకుచిత రాజకీయాల వలన ఇలా జరుగుతుందన్నారు. కార్మికులు, రైతు కూలీలు, రైతులు ఉద్యమాల ద్వారా నే హక్కులు సాధించుకోవడం, సమస్యలు పరిష్కరించుకోవడం అనేది జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం 2001 లో ప్రారంభించి 2014లో సాధించగలిగారన్నారు. బీసీ కులాల వారికి రిజర్వేషన్లు కావాలనే డిమాండ్ ను తీసుకొని ముందుకు వెళితే 60 శాతం బీసీ కులాల జనాభా గల అత్యధిక కులాల వర్గాల వారిని ఆకర్షించి జాతిపితగా అవతరించే అవకాశం అతి సమీపంలో ఉందన్నారు. జాతీయస్థాయిలో బీసీ కులాల వారు చైతన్యవంతులవుతే త్వరలో జాతీయస్థాయిలో మార్పు రాగల అవకాశాలు ముందుగా ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బీసీ సంఘ పోరాట సమితి నాయకులు కే ఏ నరసింహులు, కాసెట్టి లక్ష్మణ్, ఆడేపు లక్ష్మీనారాయణ, శ్రీరాముల గంగాధర్, మామిడి విజయ్, అయిలవేణి నరసయ్య, దండవేణి చంద్రమౌళి, సిరవేణి పెద్దిరాజం, మూల భాస్కర్ గౌడ్, జంగం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## వలస కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

**జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం**



ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి) :జిల్లాలో వివిధ ప్రాంతాల



నుండి వలస వచ్చి జీవనోపాధి పొందుతున్న వలస కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్మిక శాఖ, పరిశ్రమల శాఖ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారులతో వలస కార్మికుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రతి వలస కార్మికుని వివరాలు ఈ – శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని వివిధ పరిశ్రమలలో వివిధ రాష్ట్రాల నుండి వలస వచ్చిన కూలీలు పనిచేస్తున్నారని, వారి వివరాలను సేకరించి ఈ – శ్రమ్ పోర్టల్ లో నమోదు చేయాలని, వలస కూలీల పిల్లల సంక్షేమం కోసం కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఇతర అసంఘటిత రంగాలకు చెందిన కూలీలు వారి వివరాలను ఈ – శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి




మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 03, ప్రజాపాలన : అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలని దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారు. ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం రోజున మంచిర్యాల మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచింది ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ,ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ఇచ్చే విదంగా అసెంబ్లీ లో బడ్జెట్ పెట్టాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల రాజీవ్ నగర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హులైన పేదలకు వెంటనే ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి రాజేశ్వరి, గోమస ప్రకాష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, ఎం.రాజ్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, ప్రేమ్ కుమార్, శేఖర్, డివైఎఫ్ఐ నాయకులు,ఎం. తిరుపతి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, డి.మోహన్ కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి, అభినవ్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి, తస్లిమ, సుల్తానా, పూజ, రమ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణ ప్రదేశాన్ని పరిశీలించిన ఏ పి డి ఎంపీడీఓ



మధిర ఫిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలోదెందుకూరు గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నందు తెలంగాణ క్రీడా ప్రాంగనము నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చుంచు శ్రీనివాసరావు, ఎంపిడిఓ కుడుముల విజయభాస్కర్ రెడ్డి లు పరిశీలించారు. క్రీడా ప్రాంగణం పనిని త్వరగా పూర్తి చేయాలనీ క్షేత్ర స్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనూష, టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 04, ఫిబ్రవరి 2023

# రాజ్యాంగాన్ని కూల్చివేస్తున్న మెజారిటీవాదం

దేశపాలన కలవరం కలిగిస్తోంది. బాబాసాహెబ్ అంబేద్కర్ మాటలు జ్ఞాపకమొస్తున్నాయి: 'రాజ్యాంగం ఎంత మంచిదైనా, దానిని అమలుపరిచేవాళ్లు చెడ్డ వాళ్లయితే అది కూడా చెడ్డదైపోవడం ఖాయం, రాజ్యాంగం ఎంత చెడ్డదయినా దానిని అమలుపరిచేవాళ్లు మంచివాళ్లయితే అది మంచిదవడం కూడా అంతే ఖాయం'. దేశ పౌరులు అందరినీ సమదృష్టితో చూచే, క్రియాశీల రాజ్యాంగాన్ని భారత్ ఔదలదాల్చింది. రాజ్యాంగ వ్యవస్థల మధ్య సమతౌల్యతకుబీ కార్యనిర్వాహక, శాసన నిర్మాణ, న్యాయ నిర్ణయ వ్యవస్థలు ధర్మశీలంగా ప్రవర్తించేలా చేసేందుకు మన సంవిధాన మౌలిక నిర్మాణం (బేసిక్ స్ట్రక్చర్) పూచీపడుతోంది. అయితే దేశ పాలనకు సారథ్యం వహిస్తున్నవారు ఆ సమతౌల్యతకు భంగం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యుఎస్) వారికి విద్యా ఉద్యోగాలలో పది శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ఒక జనాకర్షక చర్య. దానిని సర్వోన్నత న్యాయస్థానం మెజారిటీ తీర్పుతో సమర్థించింది. కేంద్రం తన నిర్ణయాలకు అనుగుణంగా సుప్రీంకోర్టు నుంచి తీర్పులను రాబట్టుకుంటున్నదని చెప్పడానికి ఇది మరొక నిదర్శనం. సామాజిక అణచివేతకు గురైన వారి అభ్యున్నతికి తోడ్పడడం రిజర్వేషన్ల లక్ష్యం. మరి సామాజికంగా ఉన్నత స్థాయిలో ఉన్నవారు ఆర్థికంగా పేదలు అయినంత మాత్రాన రిజర్వేషన్ల సదుపాయాన్ని కల్పించాలా? కల్పించనవసరం లేదని 1992లో తొమ్మిది మంది సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంగా అభిప్రాయపడింది. 1980వ దశకం తుది సంవత్సరంలో వి.పి. సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫారసులను అమలుపరిచేందుకు సంకల్పించినప్పుడు సామాజికంగా అణచివేతకు గురైన వారికి మాత్రమే రిజర్వేషన్లు కల్పించాలని నాటి ధర్మాసనం గట్టిగా అభిప్రాయపడింది. అయితే, ఇప్పుడు ఆర్థిక వెనుకబాటుతనం ప్రాతిపదికన అగ్ర వర్ణాలలోని పేదలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ఇది రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కును పూర్తిగా ఉల్లంఘించడం మినహా మరేమీ కాదు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో ముగ్గురు న్యాయమూర్తులు మాత్రమే సమర్థించారు. 1992 తీర్పులో తొమ్మిదిమంది సభ్యుల ధర్మాసనంలో ఆరుగురు న్యాయమూర్తులు రిజర్వేషన్లకు ఆర్థిక వెనుకబాటుతనాన్ని ప్రాతిపదికగా తీసుకోకూడదని స్పష్టం చేశారు. నియమాల ప్రకారం తొమ్మిది మంది కంటే ఎక్కువ మంది సభ్యులు గల ధర్మాసనం మాత్రమే 1992 తీర్పును తోసిపుచ్చవలసి ఉంది. షెడ్యూల్డు కులాల వారు శతాబ్దాలుగా అన్యాయాలకు గురవుతూ వస్తున్నారు. భారత గణతంత్ర రాజ్య నిర్మాతలు వారికి ఆ వివక్షలను అధిగమించేందుకే రిజర్వేషన్లు కల్పించారు. మరి, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు హేతుబద్ధత ఏమిటి? చెప్పవచ్చిన దేమిటంటే మెజారిటీవాద (అత్యధిక సంఖ్యాక వర్గం అభిప్రాయాన్ని మన్నించడం) పాలనలో భాగమే ఈ రిజర్వేషన్లు. సమాజంలో అసంఖ్యాకుల జీవితాలను ప్రభావితం చేసే విషయాలు, అందునా గత తీర్పులు లేదా న్యాయ నిర్ణయాలను నిశితంగా పరిశీలించడంపై విస్తృత ధర్మాసనాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో ఆరుగురు న్యాయమూర్తుల తీర్పు కంటే ముగ్గురు న్యాయమూర్తుల తీర్పే ప్రాధాన్యం పొందింది. ఇలా అయితే రాజ్యాంగ మౌలిక స్ఫూర్తి ఏమవుతుంది? స్వార్థ ప్రయోజనాలకు అసంగత విషయాలను ఆమోదిస్తే ఎలా? న్యాయస్ఫూర్తి కొరవడడం లేదా? ఇదే పరిస్థితి కొనసాగితే మూడు రాజ్యాంగ వ్యవస్థల మధ్య సమతౌల్యత దెబ్బ తింటుంది. మెజారిటీ వాదానికి అనుగుణంగా కార్యనిర్వాహక, శాసననిర్మాణ వ్యవస్థలు పనిచేస్తాయి. ఇది నిరంకుశ పాలనకు దారితీస్తుంది. న్యాయవ్యవస్థ పరోక్షంగా దాని నియంత్రణలోకి వస్తుంది. మెజారిటీవాద పాలన మన ప్రజాస్వామ్య మనుగడకు ఒక సవాల్‌గా పరిణమించిందన్న వాస్తవాన్ని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ప్రభుత్వ బ్యాంకుల నుంచి వేల కోట్ల రూపాయలు రుణంగా తీసుకుని తిరిగి చెల్లించకుండా విదేశాలకు పరారయిన పారిశ్రామికవేత్తలపై చర్య చేపట్టకపోవడం ఎలాంటి ప్రజాస్వామిక సంప్రదాయం? ఆశ్రిత పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వ నియమాలను మార్చడం అనుచితం కాదా? షెడ్యూల్డు ప్రాంతాలలో విచక్షణా రహితంగా గనుల తవ్వకాలకు అనుమతినివ్వడం సబబేనా? పర్యావరణ చట్టాలను ఉపేక్షించి పారిశ్రామికవేత్తలు, పెట్టుబడి దారుల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం చాలా ప్రమాదకరం. ప్రభుత్వం సామాన్యుల ప్రయోజనాలను పరిరక్షించే వైఖరి చూపడం లేదు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టేందుకు, నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు ప్రభావశీలమైన చర్యలు లేకపోతున్నాయి. కార్మిక జనవాళి, ముఖ్యంగా వలసకార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నారా? ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య పద్ధతులకు స్వస్తి చెప్పుతున్నారు. ప్రతిపక్షాల వారిని అణచి వేస్తున్నారు. లేదంటే పరిహసిస్తున్నారు. పార్లమెంటులో ఏ సమస్యమీద అయినా అవగాహనతో కూడిన చర్చలు జరుగుతున్నాయా? అభివృద్ధి ప్రాజెక్టుల పేరిట వేలాది కుటుంబాలను నిర్వాసితులను చేస్తున్నారు. నిస్సిగ్గుగా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసిన వారిని నిర్బంధిస్తున్నారు. పౌరహక్కుల సంఘాల నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేయడం, వారిని సంవత్సరాల తరబడి నిర్బంధించడం ఉంచడం దేనికి సంకేతం? మెజారిటీవాదం మన ప్రజాస్వామ్యానికి ఒక ప్రధాన సవాల్‌గా ఉన్నది. దేశ పాలకులు ప్రజాస్వామ్య విలువలను అలక్ష్యం చేస్తున్నారు. ఇది నిరంకుశపాలనకు దారితీస్తోంది. ఈ పరిణామం రాజ్యాంగ స్వరూపాన్ని మార్చివేస్తోంది. దీనివల్ల కార్యనిర్వాహక, శాసన నిర్మాణ, న్యాయ నిర్ణయ వ్యవస్థల విధి నిర్వహణలో సమన్వయం, సమతౌల్యత సమసిపోయే ప్రమాదమెంతైనా ఉన్నది.

# ధర్మాన్ని ఎరుకపరిచిన నైతిక యాత్ర



రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర (7 సెప్టెంబర్ 2022- 30 జనవరి 2023) కన్యాకుమారిలో ప్రారంభమై జమ్మూ-కశ్మీర్‌లో ముగిసింది. కశ్మీర్ ప్రజలు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో మొత్తం పాదయాత్రకు ఒక విశేషమైన ప్రాధాన్యం వచ్చింది. కశ్మీర్ ప్రజలు కొంతకాలంగా గాలి పీల్చుకోవడానికి కూడా వీలులేని పరిస్థితి నుంచి సామాజిక సామరస్యత పేర ఒక ప్రముఖ పార్టీ రాజకీయ నాయకుడు పాదయాత్ర చేస్తూ తమ మధ్యకు రావడం వాళ్లలో కొత్త ఉత్సాహాన్ని కలిగించినట్లు కనిపించింది. ఒక్క కశ్మీర్‌లోనే కాదు దేశవ్యాప్తంగా గత దశాబ్దకాలం నుంచి ఒక భయానక పరిస్థితి నెలకొంది. రాజ్యం తన అన్ని ఏజెన్సీలని, అన్ని నిర్బంధ చట్టాలని తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా దురుపయోగించడమే కాక ఏ రంగాన్ని కూడా వదిలిపెట్టకుండా ప్రతి రంగం మీద దాడి చేస్తున్నది. ప్రజాస్వామ్యవాదులు, ఉద్యమకారులు, సామాజిక సంస్థల కార్యకర్తలు, కవులు, కళాకారులు, రచయితలు, జాతీయ అవార్డులు పొందినవారితో సహా అందరూ ప్రభుత్వ ఏజెన్సీల నిర్బంధానికి గురి అయ్యారు, అవుతున్నారు. తమ రాజకీయాలతో విభేదించిన వారిని అర్బన్ నక్సలైట్లు అని ముద్ర వేసి జైళ్లపాలు చేస్తున్నారు. దీనికి భీమా కోరెగాం ఒక కొట్టవచ్చిన ఉదాహరణ. రాజకీయాలు ప్రజల జీవన్మరణ సమస్యలను పరిష్కరించే బదులు అభివృద్ధి నినాదంతో గతంలో ఎన్నడూ లేని అసమానతలను సృష్టించాయి. ఈ అభివృద్ధి నమూనాకు బీజాలు వేసింది కాంగ్రెస్ పార్టీయే. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ అభివృద్ధి నమూనాకు మద్దతు ఇచ్చి పెంచి పోషించారు. ఒక దశాబ్దకాలం నిరాఘాటంగా నియోలిబరల్ ఆర్థిక నమూనాని అమలుచేశారు. ఈ నమూనా సృష్టించిన భిన్న చిక్కుముడులలో చిక్కుకొని చివరకు 2014లో అధికారాన్ని కోల్పోయారు. ఇదే అభివృద్ధి నమూనాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం మరింత నిర్దాక్షిణ్యంగా అమలు చేస్తున్నది. కాంగ్రెస్‌కు లేని కొన్ని శక్తులు బీజేపీకి అనుకూలించాయి. ప్రధానంగా, ఈ రాజకీయ పక్షం మాతృ సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, దాని అనుబంధ సంస్థలు క్షేత్రస్థాయి దాకా విస్తరించి ఉన్నాయి. దీనికితోడు కార్పొరేటు మీడియా, సోషల్ మీడియా విపరీతంగా విస్తృతి చెందింది. ఈ పార్టీకి మతపరమైన భావజాలముంది. ఆర్థిక వనరులు అపరిమితంగా అందుబాటులో ఉన్నాయి. రాజకీయాలు ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించే స్థితిలో లేనప్పుడు ప్రజల దృష్టిని వాస్తవమైన సమస్యల నుంచి ఇతర అంశాలకు మళ్లించడం ప్రపంచవాప్తంగా చూస్తున్నాం. ఇప్పుడు మన దేశ రాజకీయాలలో కూడా జరుగుతున్నది అదే. సమాజ పరిణామక్రమంలో మతం పాత్ర ఇంకా మిగిలే ఉన్నది. గురజాడ చెప్పిన 'మతములన్నియు మాసిపోవును జ్ఞానమొక్కటె మిగిలి వెలుగును' అనే స్థాయికి సమాజం చేరుకోలేదు. రాజ్యం, మార్కెట్, శాస్త్రీయ విజ్ఞానం మతంతో చాలా తలపడ్డాయి. దీనివల్ల పాశ్చాత్య దేశాల్లో మతం చాలా వరకు వ్యక్తిగత విశ్వాసంగా మిగిలింది. అభివృద్ధి చెందుతున్న భారతదేశం వంటి దేశాల్లో భిన్నమైన అంతరాలు, అసమానతలు, ఆధిపత్యాలు తగినన్ని అవకాశాలు లేకపోవడం, విద్య వైద్యం వంటివి అందుబాటులో లేకపోవడం వల్ల మతవిశ్వాసాలు బలపడుతున్నాయి. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నియోలిబరల్ ఆర్థిక నమూనా సమాజాన్ని సంక్షోభంలోకి నెట్టినకొద్దీ రాజకీయాల్లో భావజాలం మారి రాజ్యాంగ విలువలకు భిన్నంగా మత విశ్వాసాలని విద్వేషాలుగా మార్చడంతో సహజీవనం, సమభావనం అనే ఉదాత్త విలువలకు విఘాతం కలిగింది. మతాల మధ్య, సమూహాల మధ్య నిచ్చెనమెట్ల కులాల మధ్య హింస పెరిగింది. దళితుల, ఆదివాసీల, మహిళల మీద కూడా హింస పెరుగుతున్నది. అన్నిరకాల సామాజిక సంబంధాలు గతంలో ఎన్నడూ లేనంత సంక్షోభంలో చిక్కుకున్నాయి. తమ జీవితంలో ఉండే అసమగ్రతకు, ఆందోళనకు, అభద్రతకు లోపభూయిష్ట వ్యవస్థలో కారణాలు చూసే బదులు వీటికి కారణం ఇతర మతస్థులని, సమూహాలనే ప్రచార రాజకీయాల విషవలయంలో చిక్కుకున్నారు. ఈ సమాజం ఎటుపోతున్నది అన్న మౌలిక ప్రశ్న అడగనంతకాలం ఈ సంక్షోభం ఏదో ఒక రూపంలో కొనసాగుతుంది. ఈ రాజకీయ, సామాజిక, ఆర్థిక సందిగ్ధకాలంలో, అన్ని సమస్యలను కాకపోయినా సమాజంలో సహజీవన అవసరాన్ని, సమ్మిళిత సంస్కృతి విలువని ఎత్తిపట్టడం రాహుల్ గాంధీ తన పాదయాత్ర లక్ష్యంగా పేర్కొన్నారు. పాదయాత్రకు ఊహించిన దానికంటే ప్రజల నుంచి విస్తృత స్పందన వచ్చింది. దీనిని తాను కూడా ఊహించలేదని రాహుల్ గాంధీ కశ్మీర్‌లోని పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు. ఈ సుదీర్ఘ పాదయాత్రకు అన్ని ప్రాంతాల నుంచి, అన్ని సమూహాల నుంచి స్పందన వచ్చింది. ఈ స్పందన లోతుపాతులను ఇంకా లోతుగా పరిశీలించవలసి ఉంది. కానీ సహజీవన ఆకాంక్ష సమాజంలో ఇంకా మిగిలి ఉన్నదన్న ఒక విశ్వాసాన్ని ఈ పాదయాత్ర కలిగించింది. రాహుల్ గాంధీ పాదయాత్ర ప్రారంభం కాక ముందు గత మే నెలలో హైదరాబాద్ వచ్చినప్పుడు స్థానిక కాంగ్రెస్ కోరిక మేరకు ఐదారుమంది మిత్రులం ఆయనను కలిసి ఒక గంటసేపు మాట్లాడాం. ఈ సందర్భంలో పౌరహక్కుల కార్యకర్తగా దేశంలోని నిర్బంధ చట్టాల గురించి చెపుతూ, ఈ చట్టాలు కాంగ్రెస్ కాలంలోనే ప్రవేశపెట్టారని, వాటికి భారతీయ జనతాపార్టీ మరింత పదునుపెట్టి దేశవ్యాప్తంగా ఉపయోగిస్తున్నదని, ప్రజాస్వామ్య వ్యవస్థకు, పౌరహక్కులకు ఇవి చాలా ప్రమాదకరమని చెపుతూ, ఉపా వంటి చట్టం ప్రభుత్వ యంత్రాంగానికి ఎంత విచ్చలవిడి అధికారాలిచ్చిందో వివరిస్తూ, ఈ చట్టాలను ఎత్తివేయాలని సూచించాం. ఇదే అంశాన్ని తెలంగాణ పౌరహక్కుల సంఘం లిఖిత రూపంలో ఇచ్చిన పత్రాన్ని నేను మూడవ పర్యాయం కలిసినప్పుడు ఆయనకు ఇచ్చాను. ఆ పత్రాన్ని జాగ్రత్తగా తీసుకుని తన జేబులో పెట్టుకున్నాడు. రెండవ పర్యాయం పాలమూరు అధ్యయన వేదిక సభ్యులం ఆయనను కలిశాం. ఈసారి సూటిగా కాంగ్రెస్ పార్టీ అభిమానులం కాదని, కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పుడు విధానాలను నిరంతరంగా విమర్శిస్తూ మాట్లాడాం, రాశాం అని చెపుతూ... 'మీరు ప్రవేశపెట్టిన సామ్రాజ్యవాద నియోలిబరల్ అభివృద్ధి నమూనా ప్రజలకు హాని చేయడం వల్ల మీరు 2014 ఎన్నికలలో ఓడిపోయారు' అని అన్నప్పుడు మేం అమలుచేసిన నియోలిబరలిజం ఎంత కాదన్నా సాఫ్ట్ నియోలిబరలిజం, కాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం నియోలిబరలిజాన్ని నిర్దాక్షిణ్యంగా అమలుచేస్తున్నా రెండవ పర్యాయం కూడా ఎందుకు గెలిచారు అనే ప్రశ్న వేశారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రజా ఉద్యమాల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఆయనను కలవడానికి చాలామంది ఎదురు చూస్తుండడంతో సమయాభావం వల్ల లోతైన విశ్లేషణ సాధ్యం కాలేదు. కాంగ్రెస్ పార్టీ విధానాల పట్ల మాకు విమర్శ ఉన్నా, ఫాసిజం అందరి ఇంటి తలుపులు తడుతున్నప్పుడు ఏ చిన్న ప్రజాస్వామ్య ప్రయత్నాన్నయినా సమర్థించాలనే ఉద్దేశంతో ఆయనను కలుస్తున్నాం అని చెప్పాం. అలాగే తెలంగాణలో ఆయన యాత్ర ముగుస్తున్న సందర్భంలో మరోసారి కలిసినప్పుడు దక్షిణ భారతదేశంలో తన పరిశీలనను వివరిస్తూ, పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆలోచనలు చాలా అస్పష్టంగా ఉన్నాయి, ఎందుకు? అనే ప్రశ్న అడిగాడు. ఈ పర్యాయం చర్చ కొంత విస్తృతంగానే జరిగింది. ఈ మూడు పర్యాయాలు ఆయనతో చర్చించినప్పుడు మేం గమనించింది, మనిషి నిరాడంబరంగా, స్నేహపూరితంగా మాట్లాడటమే కాక సమస్యలను అవగాహన చేసుకోవడానికి నిజాయితీగా ప్రయత్నం చేస్తున్నాడనిపించింది. చోటా మోటా రాజకీయ నాయకులు అహంకారపూరితంగా మారి, మాట్లాడటానికే సిద్ధంగా లేని కాలంలో ఒక ప్రముఖ పార్టీ నాయకుడికి ఈ లక్షణాలుండడం హర్షించదగ్గ విషయమే. ఆయన అధికారపీఠం మీద కూర్చుంటే ఎలా మారుతారో చూడవలసిందే. సాధారణ సమయాల్లో ఈ పాదయాత్రకి ఇంత ప్రాముఖ్యత ఉండేది కాదు. కాని ఒక దశాబ్దకాలం రాజకీయాలు, సామాజిక సంబంధాలలో చాలా తీవ్రమైన వక్రీకరణకు గురైనప్పుడు ఈ ప్రయోగానికి ఒక ప్రాయోజికత ఉంది. భారత ప్రజల సహజీవన సంస్కృతిని కాపాడడమే కాక మత, కుల, లింగపర వివక్షతో పాటు, నిచ్చెనమెట్ల సంబంధాలు ప్రజాస్వామ్యీకరించాలి అనే స్వాతంత్రోద్యమ ఆకాంక్ష, అలాగే స్వాతంత్ర్యానంతరం జరుగుతున్న ప్రజాస్వామ్య పోరాటాల ఆశయాన్ని ఎలా కాపాడుకోవాలి అనే సందిగ్ధ దశలో మనం ఉన్నాం. ఈ విలువలని కాపాడి వీటిని ఆచరణాత్మకం చేయడానికి ఏ చిన్న ప్రయత్నానికైనా మనందరం సహకరించవలసిందే. 'భారత్ జోడో – నఫ్రత్ ఛోడో' అన్న నినాదంలో అంతర్గతంగా ఈ ఆకాంక్ష ఉన్నది అని భావించే వారందరూ తమ తమ విభేదాలు పక్కకుపెట్టి ఏదో మేరకు సహకరించారు. కొందరు పరోక్షంగానైనా హర్షించారు. భారతీయ జనతాపార్టీ ఎంత విమర్శించినా ఈ యాత్రను రాహుల్ గాంధీ పూర్తిగా రాజకీయపరం చేయకుండా, దీనికి ఒక నైతికకోణాన్ని చేర్చారు. ఎన్నికలలో మాకు ఓటు వేయండనో, కాంగ్రెస్ పార్టీని గెలిపించండనో ప్రజలను అడగలేదు. విచ్ఛిన్నమవుతున్న మతపర సంబంధాల నుంచి బయటపడాలని, దేశంలో ప్రజలు కలిసి జీవించాలని, ఏ దేశ అభివృద్ధికైనా ఈ సామరస్య సామాజిక వాతావరణం అవసరమనే సందేశం ఈ యాత్ర ద్వారా ఇచ్చారు. ఈ యాత్ర వల్ల ఏ కారణం లేకుండా మతద్వేషాలు పెంచుకుంటున్న మధ్యతరగతి, దిగువ మధ్యతరగతిలో ఒక వర్గమైనా కొంత ఆలోచించడానికి ఒక వాతావరణం ఏర్పడింది. సమాజంలో ప్రజాస్వామ్యశక్తులు, దేశభవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్న వ్యక్తులు, సంస్థలు ఉన్నాయి. సామాజిక మార్పు చైతన్యవంతమైన ప్రజల మీద ఆధారపడి ఉంటుంది. ఈ యాత్ర నియోలిబరలిజానికి ప్రత్యామ్నాయం లేదని, రాజకీయ ప్రత్యామ్నాయం లేదని, మోదీకి ప్రత్యామ్నాయ నాయకుడు లేడని, ప్రశ్నించే గొంతుకలు మూగపోతున్నాయని నిరాశ చెందుతున్న వారికి కొంత వెసులుబాటును కల్పించింది. ఈ యాత్ర కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎంత దోహదపడుతుందో తెలియదు కాని ఒక ప్రజాస్వామ్య వాతావరణాన్ని కల్పించడానికి మాత్రం దోహదం చేసింది. ప్రజాపోరాటాలు దీనిని ముందుకు తీసుకుపోవాలి.

# మా అస్థిత్వం పేరు అడవి

ఏ తోడేళ్లు మమ్మల్ని కొండమేకల్నిజేసీ
వెంటాడుతున్నాయి ?
ఏ పెద్దపులులు మమ్మల్ని అడవి జింకల్ని జేసీ
వేటాడుతున్నాయి ?
ఏ గండభేరుండాల రెక్కలల్లార్పుకు
మా కాళ్ల కింద నేల కదలబారుతోంది?
పొగబెట్టి పట్టునుండి తేనేటీగల్ని తరిమినట్టు
పుట్టి పెరిగిన నేలమీంచి
మమ్మల్ని తరుమిగొడుతున్నదెవరు?
తరాల పురిటి జ్ఞాపకాలు తలకెత్తుకొని
ఉబికే దుఃఖాన్ని ఉగ్గబట్టుకొనీ
యీ పచ్చనికొండలమీంచి ఎక్కడికని పొమ్మంటారు?
బొందిలో ప్రాణాలు యిక్కడే విడచి
నడచే శవాలమై ..
చితిలోంచి లేచే పొగమేఘాలమై ..
దిక్కులపట్టి ఎక్కడికని ఎగిరిపొమ్మంటారు ?

నెపం అభివృద్ధి మీదపెట్టి
అడవికి మమ్మల్ని దూరంజేస్తున్న వాడెవడో
వాడి అభివృద్ధి మీద మన్నుబడ ..
వాడి హైడ్రో పవర్ ప్రాజక్టులు ఆవిరైపోనూ ..
మా పీసాచట్టం పీక పిసికేసాక ..
మా ఐదవషెడ్యూల్ అటవీచట్టాల్ని అడుగేసి మట్టేసాక ..
కాట్లో కొరివిలా మండుతోందివాల కొయ్యూరు
చింతనిప్పులు చెరుగుతోంది చింతపల్లి
బందూకుల మధ్య బందీయైపోయింది గొందిపాకల
చావుశంఖం పూరిస్తోంది సమగిరి
ఎర్రిచూపులు చూస్తోంది ఎర్రవరం
అల్లకల్లోలమైపోతోందివాల అల్లూరి జిల్లా
యిది ఆదివాసీ చేసే ఆకలి పోరాటం
చచ్చిన పక్షిరెక్కలా కాలిపోయిన పోడు వదిలి
దుఃఖమంతా ఒకచోట పోగేసినట్టున్న గూడువదిలి
పిల్లాజెల్లా లొల్లాడి కట్టుకొనీ ..
గొడ్డూగోదా వెంటబెట్టుకొనీ ఎక్కడికని పొమ్మంటారు?

ఏడ్చి ఏడ్చీ కంటిచెరువులో యింకిపోయాయి నీళ్లు
చిగురాకుల్లా స్వచ్ఛంగా బతికిన వాళ్లం
ఎండుటాకులైరాలి ధూళిధూసర దేహాలతో
కార్పొరేట్ పెనుగాలికి కొట్టుకుపోతున్నాం
వనాల్లో బతికిన వాళ్లం నాగరిక జనాల్లో
ఎలా బతుకుతాం?
బతుకుదారి తప్పిన బెదురు జింకలమై
పట్నం పరాయిపంచన ఎలా గడుపుతాం?
తలచుకుంటేనే .. భరించలేని గుండెకోత
అయినా తప్పదీ బతుకునదిలో ఎదురీత !
అయినా ఎన్నాళ్లిలా?
మీరు తరిమిగొడుతుంటే వేం
బెదిరిపోయేదిక చాలు
ఎవడెవడోవచ్చి ఎవడెవడికో అప్పనంగా
కట్టబెట్టేందుకు
అడవి మీ యబ్బసొత్తు కాదు
మా తరాల మూలవాసుల జన్మహక్కు
మేం అడవిబిడ్డలం .. అల్లూరి వారసులం ..
తూరుపు దిక్కున ఎగిసే పోరుమంటలం ..
మా అస్థిత్వం పేరు అడవి ..
మా తెగువ పేరు పోరాటం ...

**– సిరికి స్వామినాయుడు**

## దళితుల సాధికారత కోసమే దళిత బంధు: ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, ఫిబ్రవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి):దళిత కుటుంబాల సాధికారత కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం దళిత బంధు పథకం కింద హబ్సిగూడకు చెందిన చెంచాల శ్రీనివాస్ కు మంజూరైన శ్రీ దత్త ఎంటర్ప్రైజస్ బ్యాటరీస్ యూనిట్ ను ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చెంచాల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ: ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్



మంచిర్యాల , ఫిబ్రవరి 03, ప్రజాపాలన: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ -2023 నూతన క్యాలెండర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈడీ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు పోవాలని కుల నిర్మూలన జరగాలని అహర్నిశలు కృషి చేసినటువంటి గొప్ప మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, కొమురం భీం, సాహు మహారాజ్, కారల్ మార్క్స్, నెల్సన్ మండేల చిత్రాలను క్యాలెండర్లో ముద్రించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దళితుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైనటువంటి వాళ్లకి ఇస్తానన్నటువంటి దళిత బంధు , డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు ఇచ్చి సొంతింటి చిరకాల కలను నెరవేర్చాలని కోరారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఇల్లు లేక, ఇల్లు కిరాయిలు కట్టలేని అనేకమంది దళితులు, పేద ప్రజలు జీవనం సాగిస్తున్నారని, రోజురోజుకు ఇల్లు అద్దెలు పెరిగిపోతున్నా నేపథ్యంలో పూట గడవడమే కష్టంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అర్హులైనటువంటి వాళ్లకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కె.ప్రేమ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు రాజశేఖర్ ప్రదీప్ తరులు పాల్గొన్నారు.

## వడ్డెర సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి

**వడ్డెర సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు విఆర్ అంజిలయ్య**



వికారాబాద్ బ్యూరో 3 ఫిబ్రవరి ప్రజాపాలన : ప్రభుత్వాలు మారినా వడ్డెరల బతుకులు మారడం లేదని వడ్డెర సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు విఆర్ అంజిలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి పిలుపు మేరకు వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు వి ఆర్ అంజయ్య ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనున్న సందర్భంగా వికారాబాద్ పోలీసులు వడ్డెర సంఘం నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వడ్డెర కులస్తులను దృష్టిలో పెట్టుకొని మమ్ములను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. వడ్డెర కులస్తులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని, వడ్డెరులకు మైనింగ్ హక్కు కల్పించాలని, ప్రత్యేక హాస్టల్లో రిజర్వేషన్ కల్పించాలని, వివిధ డిపార్ట్మెంట్లో రిజర్వేషన్ కల్పించాలని స్పష్టం చేశారు. వడ్డెరులకు జీవిత బీమా సౌకర్యాన్ని పెంచాలని, వివిధ శాఖలలో టెండర్లు వచ్చే విధంగా చూడాలని, వడ్డెరులకు ప్రత్యేకంగా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటయ్య, బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శిలు నర్సింలు, శ్రీనివాస్, డైరెక్టర్లు కిష్టయ్య, అంజయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్ నారాయణరెడ్డికి శుభాకాంక్షలు

**బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి**





వికారాబాద్ బ్యూరో 03 ఫిబ్రవరి ప్రజాపాలన : వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపామని వికారాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దావల్ గారి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కలెక్టర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయుటకు శాయశక్తులా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ధారూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ ప్రజానిధులు జిల్లా నూతన కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ధారూర్ మండల మాజీ అధ్యక్షులు కోస్నం వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముచ్చర్ల సంతోష్ కుమార్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాములు తరిగోపుల గ్రామ సర్పంచ్ కోస్నం వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ రవికుమార్ యువ నాయకులు జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చాలి: మర్రి వెంకటస్వామి




శంకరపట్నం ఫిబ్రవరి 03 ప్రజాపాలన రిపోర్టర్ : శంకరపట్నం మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు ఉపాధి హామీ పథకానికి నిధులు ఎక్కువ కేటాయించకపోవడం పట్ల ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విధంగా ఉందని తీవ్రంగా విమర్శించారు. అదేవిధంగా విభజన హామీలను నెరవేర్చ నిధులను కేటాయించడంలో పూర్తిగా వైపల్యం చెందిందని,రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అమలు చేయడంలో వైఫల్యం చెందిందని, 8 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేయకుండా జాప్యం చేస్తుంది వితంతు, వికలాంగులు, ఆసరా పెన్షన్లు కొత్తగా ఇవ్వడం లేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం నీళ్లు,నిధులు, నియామకాలు అనే నినాదాలతో నూతనంగా రాష్ట్రం ఏర్పడిన ఈ నినాదాలు కేవలం మాటలకు మాత్రమే పరిమితం అయ్యాయని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నా ప్రభుత్వము ఇవ్వకుండా నూతనంగా కొత్త ఉద్యోగాలు నోటిఫికేషన్లు ఇచ్చినప్పటికీ వాటిని రిక్రూట్మెంట్ చేయడంలో పూర్తిగా జాప్యం చేస్తున్నదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రజలలో తీవ్రంగా వ్యతిరేకత ఉందని, రైతాంగానికి లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా జాప్యం చేస్తున్నదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నదని, ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వము ఇలాగే జాప్యం చేస్తే కాలయాపన కొనసాగిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఫిబ్రవరి చివరి వారంలో పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కుమార్, రవీందర్, వెంకటయ్య రవి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం: పి డి ఎస్ యు




చేవెళ్ల ఫిబ్రవరి 03, (ప్రజాపాలన):విద్యారంగానికి 30%శాతం నిధులు కేటాయించాలని పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ అన్నారు.ఈ వారంలో జరుగు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శుక్రవారం విద్యారంగా సమస్యల గురించి నిరంతరం పోరాటం చేసే ప్రగతిశిలా ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీ డీ ఎస్ యు విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్ట్ లు చేయడాన్ని పి డి ఎస్ యు తీవ్రంగా ఖండిస్తుంది. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు ప్రత్యేకమైన స్థానాన్ని కల్పించాలని, విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని, పెరిగిన నిత్యావసర ధరలకనుగుణంగా హాస్టల్ మెస్ చార్జీలు పెంచాలని. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్స్ 1500 నుండి 5000 కు పెంచాలని,అన్నారు.నీళ్లు, నిధులు,నియామకాలు అనే కోణంలో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ప్రత్యేకమైన స్థానాన్ని కల్పించాల్సిన ప్రభుత్వం ఆ విద్యారంగాన్నీ పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని పరిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం . జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ అన్నారులి. ఈ కార్యక్రమంలో నాయకులు కోజ్జంకి జైపాల్, బొజ్జి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గద్దపాక లో బిజెపి మండల కార్యవర్గ సమావేశం



శంకరపట్నం ఫిబ్రవరి 3 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగు భాస్కరాచార్యులు, గడ్డం నాగరాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ఫిబ్రవరి 10 నుండి 25 వరకు స్వీట్ కార్నర్ మీటింగ్స్ నిర్వహించాలని మండల కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.మండలంలోని అనేక గ్రామాలలో రోడ్లు విద్యుత్ సమస్యలపై ఏసీడీ చార్జీల పెంపుపై ఉద్యమం చేయాలని ఫీజు రియంబర్స్మెంట్, అర్హులైన వారందరికీ దళిత బంధు ఇవ్వాలని, దళితులకు గతంలో ఇచ్చిన మూడెకరాల భూమి హామీలను అమలు చేయాలని నిరుద్యోగ భృతి 3016 రూపాయలను వెంటనే అందించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు పలకల రాజిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు అంతం రాజిరెడ్డి, జంగా జయపాల్, మండల ప్రధాన కార్యదర్శిలు ఎలుక పెల్లి సంపత్ దాసరపు నరేందర్ మండల ఉపాధ్యక్షులు జనపట్ల రాజిరెడ్డి, పిన్ రెడ్డి సంపత్ రెడ్డి, పెసరి వీరా అర్జున్, కార్యదర్శులు వడ్లకొండ రాజేందర్, దాసరి సంపత్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కనకం సాగర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మందాడి జగ్గారెడ్డి, ఓ బీసీ మోర్చా మండల అధ్యక్షుడు గౌరవేని శ్రీనివాస్, యువ మోర్చా మండల అధ్యక్షుడు బొడిగ నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ చుక్కల శ్రీకాంత్, మోర్చల ప్రధాన కార్యదర్శి బోడ తిరుపతిరెడ్డి, రంజిత్, రమణారెడ్డి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు .

## ఆయిల్ ఫామ్ సాగులో మెలకువలు



శంకరపట్నం ఫిబ్రవరి 03 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన చింతరెడ్డి మధుకర్ రెడ్డి అర్కండ్ల శివారులో గల వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం హార్టికల్చర్ ఆఫీసర్ మంజువాణి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ , ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ తో రైతులకు అధిక దిగుబడి వస్తుందని, మొక్కలు నాటిన నుండి మూడు సంవత్సరాల తర్వాత నుండి రైతుకు పంట దిగుబడి వస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర పట్నం వ్యవసాయ అధికారి ఆర్ శ్రీనివాస్ ధర్మారం సర్పంచ్ చుక్కల రవి, వ్యవసాయ విస్తరణాధికారి లక్ష్మీ ప్రసూన, గ్రామ రైతు బంధు కో ఆర్డినేటర్ కోటయ్య, గ్రామ రైతులు మోతే ఎల్లారెడ్డి, వంగల గాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు లేని పేదవారికి స్థలాలివ్వాలి



చేవెళ్ల ఫిబ్రవరి 03, (ప్రజాపాలన):చేవెళ్ల నియోజకవర్గం,శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని మరియు ఇళ్ల పట్టాలు ఉన్న పేదలందరికీ ఇళ్ల జాగాలు చూపించి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని సిఐటియు రైతు సంఘం, ప్రజా సంఘాలు శంకరపల్లి ఎంఆర్ఓ గారికి వినతిపత్రం అందచారశారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్ గారు హాజరై మాట్లాడుతూ శంకరపల్లి పట్టణ కేంద్రంలో చాలామంది పేదలకు గత ప్రభుత్వం ఇంద్రా రెడ్డి గారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇళ్ల పట్టాలు ఇచ్చారని,అప్పటినుంచి ఇప్పటివరకు ఇలా జాగాలో చూపించలేదని ప్రభుత్వం వెంటనే సర్వేనెంబర్ 278 లో పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారు కాబట్టి గతంలో ఇళ్ల పట్టాలు పొందిన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అలీ దేవేందర్ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లారెడ్డి గారు శంకర్పల్లి పట్టణ నాయకులు మల్లేష్ తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి



కోరుట్ల, ఫిబ్రవరి 03 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో అలివేలు మంగ సమేత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు.జువ్వాడి కృష్ణారావు కి ఆలయ కమిటీ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కళ్యాణం,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితోపాటు పైడిమడుగు గ్రామ సర్పంచ్ భీమారెడ్డి, ఎంపిటీసీ గడికొప్పుల గోపాల్, ఆలయ చైర్మన్ పెద్ది చిన్న గంగారెడ్డి, కోరుట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, అందే మారుతి, బెజ్జారపు శ్రీనివాస్, అబ్దుల్ ఆఫీజ్,ఎంబరి సత్యనారాయణ, పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షుడు మర్రిపల్లి జనార్ధన్, ఆశిరెడ్డి రాజేశం, కట్టెకోల రమేష్ నేమిళ్ల మల్లారెడ్డి దొమ్మటి ధర్మపురి, ఆవునూరి కాశిరెడ్డి, సైదు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా సెక్టోరియల్ అధికారి కె.రాజేశ్



కోరుట్ల, ఫిబ్రవరి 03 (ప్రజాపాలన ప్రతినిధి) :కోరుట్ల మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మోహన్ రావుపేట ను జిల్లా సెక్టోరియల్ అధికారి కె.రాజేశ్ శుక్రవారం రోజున సందర్శించారు.ఈ పర్యవేక్షణలో ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమం అమలు జరుగుతున్న తీరును, విద్యార్థుల ప్రగతిని,బడి బయటి విద్యార్థుల వివరాలను,స్వచ్ఛ పాఠశాల,శాలసిద్ధి, చైల్డ్ ఇన్ఫో లో విద్యార్థుల నమోదు, ఎఫ్.ఏ.1,ఎఫ్.ఏ.2, ఎఫ్.ఏ.3, ఎస్.ఏ 1 రికార్డు లను పరిశీలించారు.జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నూతన పరీక్ష విధానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సెక్టోరియల్ అధికారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.లలిత, మధుసూదన్ రావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి డివిజన్లో కంటి వెలుగు క్యాంపు ఏర్పాటు చేస్తాం: మేయర్ సామల బుచ్చిరెడ్డి



మేడిపల్లి, ఫిబ్రవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో ప్రతి డివిజన్లో కంటి వెలుగు క్యాంపును ఏర్పాటు చేస్తామని మేయర్ సామల బుచ్చిరెడ్డి తెలిపారు. కార్పొరేషన్లోని2వ డివిజన్ ఇందిరా నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో మేయర్ సామల బుచ్చిరెడ్డి 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేటర్లు కొత్తచందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ సామల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రతి డివిజన్లో కంటి వెలుగు క్యాంపు ఏర్పాటు అవుతుందని, 100 రోజుల ఈ కార్యక్రమాన్ని ఒక్కో డివిజన్లో సుమారు వారం రోజుల పాటు క్యాంపు నిర్వహిస్తున్నందున ప్రజలు కంగారు పడకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొత్త రవి గౌడ్ మరియు మెడికల్ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉన్న పశువులనే వధించాలి: డా.ధన్ రాజ్



లక్షెట్టిపేట, ఫిబ్రవరి 03, ప్రజాపాలన: ఆరోగ్యంగా ఉన్న మేకలను గాని, గొర్రలను మోత్రమే వదించి మాంసము విక్రయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ధన్ రాజ్ అన్నారు. పట్టణంలోని పశువైద్యాశాల ఆవరణంలో శుక్రవారం మాంస విక్రయదారులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. పట్టణంలోనే కాకుండా మండల పరిశర ప్రాంతాల్లో మేకలు గొర్రెలను వదించి మాంసం విక్రయాలు చేస్తున్నవారు, మేకను కోసేముందు పశువైద్యాధికారి పరిక్షచేసి ఆరోగ్యంగా ఉంది అని అధికార స్టాంప్ వేసిన తర్వాతనే వదించి లైసెన్స్ ఉన్నవారు మాత్రమే విక్రయించాలని ఆయన అన్నారు. అంతేకాకుండా ఈగలు దోమలు దుమ్ము దులి పడకుండా చూసుకోవాలని అన్నారు. లేని పక్షంలో అధికారిక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీహరి, శనిటరీ ఇన్స్పెక్టర్ అజిమ్, పశువైద్య సిబ్బంది యాకుబ్ అలీ, తిరుపతి, ఏజస్ అలీ అభిలాస్, మాంస దుకాణ యజమానులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల సాధనకై ఫిబ్రవరి 9న ఇందిరాపార్క్ దగ్గర జరిగే మహాధర్నను జయప్రదం చేయండి



ఇబ్రహీంపట్నం పిబ్రవరి తేదీ 3 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఉన్న ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కార్యాలయం ముందు ఈరోజు తుర్కయంజాల్ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలందరిరు పెద్ద ఎత్తున ధర్నా చేసి సూపరింటెండెంట్ శ్రీమతి అమర జ్యోతి గారికి మెమొరాండం మరియు దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ప్రజాసంఘాల పోరాట వేదిక రంగారెడ్డి జిల్లా నాయకులు, మంచాల మండల మాజీ జెడ్పిటిసి పగడాల యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పేదలకు ఇచ్చిన హామీలను టిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదు, పేదలకు ఇచ్చిన హామీలైన డబల్ బెడ్ రూమ్స్ ఇస్తామని, ఇంటి స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని చెప్పిన వాగ్దానాలు నెరవేర్చాలని, ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు తట్టుకోవడానికి రూ.3లక్షలు కాకుండా కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డి కిషన్ మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపల్ ప్రాంతం హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంతానికి జీవనోపాధి కోసం వేలాది కుటుంబాలు వలస వచ్చి జీవనం కొనసాగిస్తున్నారని అదేవిధంగా వారి కుటుంబాలు పెద్ద ఎత్తున విస్తరించాయని అన్నారు ఇలాంటి నిరుపేదలు ఇండ్లకు రాయి కట్టుకోలేక అనేక సంవత్సరాలుగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఇలాంటి వారిని గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు అదేవిధంగా తుర్కయంజాల్ మున్సిపల్ ప్రాంతంలోని అనేక మంది స్థానిక నిరుపేదలు కూడా ఇల్లు ఇందు స్థలం లేక అత్యంత దీనమైన పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఇటువంటివారిని అందర్నీ ప్రభుత్వం గుర్తించి అర్జీ పెట్టుకున్న వారందరికీ పక్కా గృహాలను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈరోజు జరిగిన ప్రజా సంఘాల పోరాటా వేదిక ఆధ్వర్యంలో వందలాదిమంది నిరుపేదలు దరఖాస్తులు పెట్టుకున్నారని వెంటనే ప్రభుత్వం ఈ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్,ఐద్వా జిల్లా కార్యదర్శి సుమలత, స్థానిక నాయకులు టీ, నర్సింహ, ఐ భాస్కర్ , కె.వెంకట కృష్ణ , బి శంకరయ్య, కొండి గారి శంకర్, ఐ.కృష్ణ ,మలాద్రి,రత్నమ్మ,శారదా, యాదగిరి, శివ ప్రసాద్ గౌడ్, అజయ్ గౌడ్, ఆంజనేయులు, శ్రీను నాయక్ ,ఉమా, స్వప్న, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎం కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగాల కోచింగ్ శిక్షణ తరగతులు ప్రారంభం



ఇబ్రహీంపట్నం పిబ్రవరి తేదీ 3 ప్రజాపాలన ప్రతినిది: పోలీసు ఉద్యోగాల వెంయిన్స్ పరీక్షకు సిద్ధమవుతున్న ఎంకేఆర్ ఫౌండేషన్ యువతకు ఫిబ్రవరి 6వ తేదీ నుండి ఫ్రీ కోచింగ్ క్లాసులు గురునానక్ కాలేజీలో బాలురు బాలికల కి ప్రారంభిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు , ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రకటించారు. సోమవారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధ్యాపకులు వెంకట్ , నరేష్ గార్లతో చర్చించి తరగతుల నిర్వహణ , అభ్యర్థుల పరీక్షల సన్నద్ధతపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. సుశిక్షితులైన అధ్యాపకులచే 45 రోజుల పాటు తరగతులు నిర్వహించి , 10 గ్రాండ్ టెస్టులతో అభ్యర్థులను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయనున్నట్లు వివరించారు. జెర్కొని రాజు ఎంకెఆర్ ఫౌండేషన్ కార్యదర్శి. ఈ ఫోన్ నంబర్ ను సంప్రదించంగలరు ౹9948555125౹

## వేసవిలో మంచినీళ్ల సమస్య రాకుండా చర్యలు: కార్పొరేటర్ సుభాష్ నాయక్



మేడిపల్లి, ఫిబ్రవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి): వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని డివిజన్లోని అన్ని కాలనీలలో మంచినీళ్ల సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్టు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సుభాష్ నాయక్ తెలిపారు. ఈ మేరకు కార్పొరేటర్ సుభాస్ నాయక్ జలమండలి మేనేజర్ రమ్య ప్రియ, విజయపాల్ లతో కలిసి డివిజన్లో మంచినీళ్ల సమస్య ఉన్న కాలనీలలో పర్యటించారు. గేట్ వాల్స్, పైప్ లీకేజీలు, కొత్త పైప్ లైన్ వేయడం వంటి సమస్యలను గుర్తించారు. డివిజన్లోని ప్రజలకు వేసవిలో మంచినీళ్ల సమస్య రాకుండా ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జలమండలి అధికారులను కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో బండారి శ్రీనివాస్, రవి సుకుమార్, రాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| ఎన్.బండయ్య | చేవెళ్ల | 9959032940 |
| నరేందర్ | చేవెళ్ల | 9490148304 |
| ఎం.పరమేష్ | శంకరపల్లి | 7989723793 |
| జి.అర్జున్ | శంకరపట్నం | 7386777544 |
| ఎం.యాదయ్య | చేవేళ్ల నియోజకవర్గం | 8328236516 |
| ఎం.మురళీ | షాబాద్ | 9989770468 |


## భారీ వాహనాలతో అక్రమ మట్టి తోలకాలు..

### టెంట్ వేసి అడ్డుకున్న అన్నదాతలు..



తల్లాడ, పిబ్రవరి 3 (ప్రజా పాలన న్యూస్): పైకి ఆకాశం వైపుచూస్తే దానంత ఎత్తులో ఉన్న గుట్టలను సైతం పిండేస్తున్నారు. ఇప్పటికే సగం గుట్ట కరిగిపోయింది. భారీ వాహనాలతో మట్టిని తరలిస్తున్నారు. వీటిని అరికట్టాల్సిన అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆ గుట్ట పరిధిలోని రైతులు అనేకసార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసే నాధుడే కరువయ్యాడు. వివరాలు ప్రకారం.. ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామ సమీపంలో అన్నారుగూడెం, జన్నారం వెళ్లే రహదారిలో ఆకాశంఎత్తులో రెండు గుట్టలు ఉన్నాయి. ఈ గుట్టల నుండి భారీ టన్నులకొద్దీ వాహనాలతో మట్టిని రోజుకు సుమారు 500 నుండి 1000 ఈ టిప్పులను తరలిస్తున్నారు. దీంతో ఆ రోడ్డు మార్గం పూర్తిగా ధ్వంసం అవ్వడమే కాకుండా అటువైపు వెళ్ళే రైతులు అనేక అవస్థలు పడుతున్నారు. దీంతో శుక్రవారం ఆ వాహనాలకు రైతులు తమ ద్విచక్ర వాహనాలను అడ్డుపెట్టి కూర్చొని కదలనివ్వమని టెంట్ వేసి ధర్నా నిర్వహించారు.

**పంటలకు తీవ్ర నష్టం..**

ఆ గుట్ట పరిధిలో రెండు వైపులా సుమారు 500 ఎకరాలు పంటలు సాగవుతున్నాయి. మిరప, మొక్కజొన్న, పత్తి పంటలు రైతులు సాగు చేస్తున్నారు. లక్షలాధి రూపాయలు పెట్టుబడులు పెట్టినప్పటికీ నిత్యం దుమ్ము, ధూళి పంటపై పడటంతో చేతికొచ్చిన పంట రైతులకు దక్కటం లేదు. 24 గంటలు రాకపోకలు కొనసాగింపు..గ్రీన్ ఫీల్డ్ హైవే పేరుతో భారీ వాహనాలతో ఇక్కడ మట్టిని తరలిస్తున్నారు. నిత్యం రేయి పగలు 24 గంటలు భారీగా తరలి వెళ్తున్నాయి. గ్రీన్ ఫీల్డ్ తో పాటు ప్రైవేటుగా కూడా జిల్లావ్యాప్తంగా అధిక రూపాయలు వసూలు చేసి మట్టిని అమ్ముకుంటున్నారు. ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోని అధికారులు..మా రోడ్లు పాడైపోతున్నాయని, మా పంటలకు నష్టపరిహారం జరుగుతుందని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా శాశ్వత పరిష్కారం లేదని రైతులు వాపోతున్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టినా పంట చేతికొచ్చే దశలో భారీగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా భారీ వాహనాలను ఆపి మాకు నష్టపరిహారం చెల్లించాలని వారు టెంటు వేసి భీస్మించుకొని కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మద్దిబోయిన పంపాద్రి, తోట నరసింహారావు, సూదా లక్ష్మణరావు, వేలాద్రి, బొంతు గోపాల్, తోట రాజారావు, ఇండ్ల కోటేశ్వరరావు, గోన లక్ష్మణరావు, మాగం నరసింహారావు, తోట నరేష్, వీరేందర్, రాగం వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ఎసిడి చార్జీలను ఉపసంహరించుకోవాలి

### న్యూడెమోక్రసీ కార్యదర్శి దొండ ప్రభాకర్




లక్షెట్టిపేట, ఫిబ్రవరి 03, ప్రజాపాలన: పెరిగిన ఎ సి డి చార్జీలను ఉపసంహరించుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఏరియా కార్యదర్శి దొండ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు సిపిఐ ఎం.ఎల్ ఆధ్వర్యంలో ఏ సి డి పేరుతో అదనపు విద్యుత్ చార్జీలను వసూలు చేయడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 24 గంటల ఉచిత కరెంటు హామీని తుంగలో తొక్కింది అన్నారు. గృహ వినియోగదారులపై సన్న , సిన్న కారు మధ్యతరగతి రైతాంగం పై మోయలేని విద్యుత్ పన్నుల భారాన్ని మోపుతున్నారన్నారు. ఏసీడీ పేరుతో అడ్వాన్స్ చార్జీలను వసూలు చేయుటకు విద్యుత్ సంస్థకు అధికారాలు జారీ చేయడం కెసిఆర్ ప్రభుత్వ ద్వంద నీతికి నిదర్శనమని అన్నారు. కరెంటు వినియోగదారులపై అధిక భారాలను వేసే ప్రభుత్వ విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 24 గంటల ఉచిత కరెంటును నిరంతరాయంగా సరఫరా చేయాలన్నారు. అప్రకటిత కోతలను ఎత్తివేయాలని రకరకాల ముద్దు పేర్లతో విధించే అదనపు చార్జీలను ఉపసంహరించుకోవాలని అన్నారు. లేనియెడల జరగబోయే పరిణామాలకు కెసిఆర్ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను ఎసిడి పేరుతో అడ్వాన్స్ చార్జీలను ఉపసంహరించుకునే అంతవరకు సమరశీల పోరాటాలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు



మేడిపల్లి, ఫిబ్రవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి)రామంతాపూర్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా పాత రామంతాపూర్లోని అంబేద్కర్ భవన్ నుండి శ్రీనగర్ కాలనీ కమిటీ హాల్ వరకు వేస్తున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పరిశీలించారు. నాణ్యత లోపించకుండా సీసీ రోడ్డును వేయాలని కార్పొరేటర్ కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ నాగమణి, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, బొడ్డుపల్లి ఆనంద్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో రెడ్ కలర్ డే






మధిర ఫిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ ఘనంగా నిర్వహించిన శ్రీనిధి కరస్పాండింగ్ బి అంజన్న బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమంలో శ్రీనిధి స్కూల్ కరస్పాండెంట్ బి అంజన్ బాబు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కలర్స్ డే లను నిర్వహించడం వలన విద్యార్థులకు మానసిక వికాసం పెంపొందుతుందని, కాబట్టి ప్రతి ప్రతివారం ఇలాంటి కలర్ డే లను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్ మరియు డైరెక్టర్ చందు మరియు టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వంలోని మధిర పట్టణ అభివృద్ధి: జడ్పీ చైర్మన్



మధిర ఫిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడుమున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.30 కోట్ల రూపాయలు కేటాయించిన కేసీఆర్ కి ప్రజలంతా మద్దతుగా నిలవాలి.ప్రజలందరి సహకారంతో అభివృద్ధి పనులు కొనసాగిస్తాం మధిర 21వ వార్డులలో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేస్తాంమధిర పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రగతి పథంలో నిలుపుతాం.ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ట్యాంక్ బండ్ సహా 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, సెంట్రల్ డివైడర్ లైటింగ్ తో పాటుగా పట్టణ సుందరికరణ చేశాంఎన్నికల సమయంలో వచ్చి మాయ మాటలు చెప్పే వారికి తగిన గుణపాఠం చెప్పి టిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించండి మున్సిపాలిటీ పరిధిలో 21వ వార్డులలో జరిగిన పలు సమస్యలపై గుడ్ మార్నింగ్ కార్యక్రమం లో జరిగిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే మధిర పట్టణ అభివృద్ధి జరిగిందని జడ్పీ చైర్మన్, బీ.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు మధిర మున్సిపాలిటీ పరిధిలో పార్టీ ఆధ్వర్యం లో గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు అందులో భాగంగా 21 వార్డులో మార్నింగ్ వాక్ చేస్తూ వార్డు మొత్తం కలియ తిరిగారు. ఆ వార్డులో ఉన్న సమస్యల పరిష్కారం తో పాటుగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజల తో ఆయన నేరుగా చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపల్ అభివృద్ధి కోసం రూ.30 కోట్ల రూపాయలు కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ప్రజలంతా మద్దతుగా ఉండాలని కోరారు ప్రజలందరి సహకారంతో మధిర పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని గుడ్ మార్నింగ్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఇప్పటికే ప్రజలకు ఉపయోగపడే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం సహా ట్యాంక్ బండ్, 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు పట్టణంలో పలు చోట్ల పార్కులు ఏర్పాటు చేసుకున్నామని సెంట్రల్ డివైడర్ తో పాటుగా లైటింగ్ సహా అంబేద్కర్ సెంటర్ ను సుందరికరణ చేశామని గుర్తు చేశారు 21వ వార్డులో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని తెలిపారు పట్టణంలో ఉన్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ ను కూడా సుందరికరణ తో తీర్చిదిద్దామని తెలిపారు ఎన్నికల సమయం రాగానే వచ్చి మాయ మాటలు చెప్పే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి కేసీఆర్ కి మద్దతుగా బిఆర్ఎస్ ఆశీర్వదించాలని కోరారు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇంత పెద్ద ఎత్తున నిధుల మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మున్సిపల్ మరియు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కి, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి, పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొండితోక లతా కిష్టప్రసాద్ అప్పారావు అరగి శ్రీను పలువురు వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బందిపాల్గొన్నారు

## రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ కొత్త రుణాలు మంజూరు చేయటం కోసం అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ ప్రవేశ పెట్టాలి



ఇబ్రహీంపట్నం పిబ్రబరి తేదీ 3 ప్రజాపాలన ప్రతినిధి మంచాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలో రైతులకు క్రాప్ లోన్ రుణాలు.లక్ష లోపు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తాను అని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కి ఏండ్లు గడుస్తున్నా ఇప్పట్టి వరకు ఏ ఒక్క రైతుకు రుణమాఫీ చేయలేదు అన్నారు. బ్యాంక్ లో రైతుల తీసుకున్న క్రాప్ రుణాలకు వడ్డీకి వడ్డీ పెరిగి లక్షలు దాటి పోవటంతో బ్యాంక్ అధికారులు సకాలంలో బ్యాంక్ వడ్డీలు కట్టాలి లేక పోతే రుణాలు మొత్తం కట్టాలి అని రైతుల ఇంటి దగ్గరకు వెళ్లి రైతులను నాన ఇబ్బందులకు గురి చేస్తూ రైతుల పరువు తీస్తున్నారు అన్నారు. ఇ విషయం పై ప్రతి పక్ష పార్టీలు రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని ఎన్ని ఉద్యమాలు చేసినా ముఖ్యమంత్రి కేసీఆర్ కు చీమ కుట్టి నట్టు కావటం లేదు అన్నారు రైతులను అన్ని విధాలుగా అఫుకుంటాను రైతును రాజును చేస్తాను అని రైతులకు మాట ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే స్పందించి అసెంబ్లీ సమావేశంలో రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ కొత్త రుణాల మంజూరు కోసం బడ్జెట్ ప్రవేశ పెట్టి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమం చేస్తాం రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ తగిన గుణపాఠం చెప్పుతాం అని హెచ్చరిస్తున్నాం.

## మధిరలో బీజేపీ నూతన కార్యాలయం ప్రారంభం




మధిర రూరల్ ఫిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాటీ పరిధిలో శుక్రవారం నాడు బీజేపీ కార్యాలయన్ని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండప్ల శ్రీధర్ రెడ్డి,మాజీ మంత్రి, రవీందర్ నాయక్, మరియు బీజేపీ జిల్లా అధ్యక్షులు,గెల్లా సత్యనారాయణ ప్రారంభించటం జరిగింది,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు, బీజేపీ ని తెలంగాణ లోఅవినీతి, కుటుంబ పాలన, అంతం చేసి బీజేపీ ని అధికారంలోకి తీసుకురావటం కోసం బీజేపీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పని చేయాలన్నీ,మధిర నియోజకవర్గం లో బీజేపీ ని బలోపేతం చేస్తూ మధిరలో బీజేపీ గెలుపు కోసం, ఇక్కడ ఎమ్మెల్యే ఉన్న అధికారాపార్టీ తరుపున జిల్లా పరిషత్ చైర్మన్ ఉన్న, మధిరలో, అభివృద్ధి మాత్రం జరగటం లేదు,దీన్ని ప్రజల్లో కి తీసుకువెళ్లి, టిఆర్ఎస్ కాంగ్రెస్ చీకటి స్నేహాన్ని ప్రజల్లోకి తీసుకోని వెళ్లాలాన్ని, కార్యకర్తలు కు చూచించటం జరిగింది,పట్టణమరియుమండల్,అధ్యక్షులు పాపట్ల రమేష్,గుండా చంద్రశేఖర్ రెడ్డి,అధ్యర్యంలో జరిగిన,ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్, ఏలూరి నాగేశ్వరావు, దళిత మోర్చా, రాష్ట్ర కార్యదర్శి, పెరుమాళ్ళప్ల విజయరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు,జిల్లా అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు,దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కోటమర్తి సుదర్శన్, బిపినాయక్,వేణుగోపాల్ రెడ్డి, దేవరకొండ కోటేశ్వరరావు, కుంచం కృష్ణారావు,కొమ్మినేని సుధాకర్, ముక్కపాటి శ్రీను, విరపనేని అప్పారావు, మోహనరావు, రాము, జయపాల్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపాలిటీ 3 వవార్డు కౌన్సిలర్ చింతల రాజశేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రజా పాలన ప్రతినిధి. పోచారం మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ చింతల రాజశేఖర్ జన్మదిన సందర్భంగా పోచారం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో కౌన్సిలర్ చింతల రాజశేఖర్ ను శాలువాతో సత్కరించి బొకే అందించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన చైర్మన్ బోయపల్లిఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్నేహశీలి మృదుస్వభావి నటుడు దర్శక నిర్మాత రాజకీయవేత్త త్రీ స్టార్ రాజశేఖర్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ కమిషనర్ ఏ సురేష్ పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యా నాయక్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అక్రమ్ అలీ నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: జెడ్పిటిసి ఎర్రచంద్రశేఖర్



జన్నారం ఫిబ్రవరి 03, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మురిమడుగు గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఉచితంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం నుండి పేద ప్రజలకు సంబంధించిన అందత్వం నుండి నివారణకు కొరకు నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ప్రజల కోసం 23 రోజులు ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. మురిమడుగు గ్రామపంచాయతీ సర్పంచ్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో కంటి వెలుగు రెండో విడత నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం నుండి కంటి వెలుగు కార్యక్రమంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైతే ఉచితంగా కళ్ళ అద్దాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు మెడికల్ సిబ్బంది, గ్రామ అధికారులు సిబ్బంది, గ్రామస్తులు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాలు లేని పేదలందరికి ఇంటి స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇండ్లు కట్టించాలి



ఇబ్రహీంపట్నం పిబ్రబరీ తేదీ 3 ప్రజాపాలన ప్రతినిధి: మంచాల మండల ప్రజా సంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని వారందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు కట్టించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గత 9 సంవత్సరాల నుండి ఇంటి స్థలాలు కాని ఇండ్ల నిర్మించడానికి నిధులు కేటాయించడం కాని జరగలేదు దీని ఫలితంగా గ్రామాలలో ఉన్న పేద ప్రజలు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు అగ్రకులలో ఉన్న పేదలు చాలా మంది ఇండ్లు లేకపోవడం ద్వారా ఇతర ఇండ్లలలో నివాసం ఉండవల్సిన పరిస్థితి ఉంది అన్నారు. కొన్ని ఇండ్లు శితిల వ్యవస్థలో ఉండి వర్షాలు పడుతున్నాపుడు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. గతంలో ప్రభుత్వం మండలంలో ఇండ్లు లేని వారికి ఇంటి స్థలాలు కేటాయించింది వారికి ఇండ్ల నిర్మాణం కోసం 5 లక్షలు ఇవ్వాలని అన్నారు. అదే విదంగా డబులు బెడ్ రూమ్ లు అర్హులైన వారికి మాత్రమే ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రావుల జంగయ్య, సిలివేరు రాజు, పోచమని కృష్ణ, కాళ్ళ జంగయ్య, కొండిగారి బుచ్చయ్య, రామకృష్ణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ




మధిర ఫిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధిఎర్రుపాలెం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీమండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు స్థానిక శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు కృషితో మంజూరీ అయినటువంటి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బందారు నరసింహారావు, కడియం శ్రీనివాస్ రావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, కంచర్ల వెంకటనర్సయ్య, సూరంసెట్టి రాజేష్, షేక్ ఇస్మాయిల్, దేవరకొండ శ్రీనివాసరావు, వేమిరెడ్డి అరవింద్ రెడ్డి, గూడేటి బాబురావు,ఫ్లి బోసు, దేవరకొండ అనిల్ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.వి వెంకట్రావమ్మ ఇనగా 18000వై ఆంధ్ర రెడ్డి వెంకటాపురం 15000రాజేష్ తక్కెళ్ళపాడు 13000వై రేణుక బుచ్చిరెడ్డిపాలెం 60000 ఏ విజయ్ కుమారి రామన్నపాలెం 45000ఎం గాయత్రి మీనవోలు 24000 రాచబంటి ముక్కంటి రాజులదేవరపాడు 25500 వి భవాని లక్ష్మీపురం 18000సిహెచ్ వెంకటేశ్వరరావు గోపవరం 15000 కాంగ్రెస్ నాయకులు చెక్కులు పంపిణీ చేసి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నార్ను

## సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కని కలిసిన నియోజవర్గ గ్రామ సర్పంచ్



మధిర ఫిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధి నియోజవర్గ పరిధిలో పలు గ్రామ సర్పంచులుసమస్యల పై సర్పంచ్ ఆధ్వర్యంలో స్థానిక మల్లు విక్రమార్కుని కలిసి మ్మా సమస్యలపైఈరోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నవి కావున.మధిర నియోజకవర్గ గ్రామ సర్పంచ్ లు సీఎల్పీ నేత లిమల్లు భట్టి విక్రమార్కని కలిసి సర్పంచుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని కోరారు.మధిర మండలం సైదల్లిపురం సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబులి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు హైదరాబాద్ వెళ్లి గ్రామ సర్పంచుల సమస్యకు పరిష్కారం చూపాలని విన్నవించుకున్నారుఈ కార్యక్రమంలో బోనకల్ మండలం చింతకాని మండలం సర్పంచులు పాల్గొన్నారు...

## తెలుగు సంస్కృతికి భారతీయ కళలకు గొప్ప గుర్తింపు తెచ్చిన వ్యక్తి విశ్వనాథ్



మధిర ఫిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు కళా తపస్వి కే విశ్వనాథ్ అకాల మృతి సినీ రంగానికి తీరనిలోటని ఖమ్మం జిల్లా మధిర మండలం మధిర సాయి భజన మండలి అధ్యక్షురాలుశ్రీ పసుపులేటి పుణ్యవతి నాగేంద్ర శ్రీనివాసరావు అన్నారు. కే విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన సినిమాలు సినీ సాహిత్యానికి సాంప్రదాయాలకు ముఖ్యంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చాయన్నారు. ఆయన మృతి సినీ రంగానికి గొప్ప తీరనిలోటు అన్నారు. విశ్వనాథ్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన కలెక్టర్ నారాయణరెడ్డి



వికారాబాద్ బ్యూరో 3 ఫిబ్రవరి ప్రజాపాలన : వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా నియమితులు అయిన నారాయణ్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్ నగరంలోని శ్రీనగర్ కాలనిలో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ను విద్యా శాఖ మంత్రి అభినందించారు.

## వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా నారాయణ్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



వికారాబాద్ బ్యూరో 3 ఫిబ్రవరి ప్రజాపాలన :వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా 2015 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి నారాయణ రెడ్డి గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రజలకు అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. రాబోవు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించెందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్ తో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ను కలిసి స్వాగతం పలుకుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.

## వెంకటాపూర్ తండాలో శ్రీ శ్రీ శ్రీ జగదాంబ మాత పల్లకి సేవ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్



వికారాబాద్ బ్యూరో 3 ఫిబ్రవరి ప్రజాపాలన : వెంకటపూర్ తండాలోని శ్రీశ్రీశ్రీ జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ ఆలయ 16వ వార్షిక ఉత్సవాలకు చివరి రోజు హాజరయ్యానని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పల్లకి సేవా కార్యక్రమంలో పాల్గొని పల్లకి మోయడం జరిగిందన్నారు. వ్యవస్థాపకులు నేనావత్ కిషన్ నాయక్ వారి కుమారులు రవీంద్ర నాయక్ పరశురాం నాయక్ లు ఆలయ విశిష్టత గురించి తెలియజేశారని అన్నారు. భక్తులకు శ్రీ శ్రీ శ్రీ జగదాంబ మాత సేవాలాల్ మహారాజుల ఆశీస్సులు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంతి రమేష్ కుమార్ శివ శివమాలలో ఉన్న న్యాయవాది తులసి రామ్ అనిల్ కుమార్ నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సెల్యూట్ టు ఎ మాస్టర్: కమల్ హాసన్



గురువారం రాత్రి తుదిశ్వాస విడిచి భారతీయ చిత్రసీమలో భారీ శూన్యతను మిగిల్చిన ప్రముఖ దర్శకుడు కె విశ్వనాథ్‌కు ప్రపంచవ్యాప్తంగా హృదయపూర్వక నివాళులు వెల్లువెత్తుతున్నాయి. కె విశ్వనాథ్ యొక్క టైమ్‌లెస్ క్లాసిక్స్ అయిన సాగర సంగమం, స్వాతి ముత్యం మరియు శుభ సంకల్పంలో నటించిన నటుడు, దర్శకుడు కమల్ హాసన్ ట్విట్టర్‌లోకి వెళ్లి మరణించిన లెజెండ్‌కు నివాళులర్పించారు. కమల్ తన నివాళులర్పణకు "సెల్యూట్ టు ఎ మాస్టర్" అని క్యాప్షన్ ఇచ్చారు. "కళాతపస్వి కె. విశ్వనాథ్ గారు జీవిత పరమార్థాన్ని మరియు కళ యొక్క అమరత్వాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నారు. అందువల్ల అతని కళ అతని జీవితకాలం, ప్రస్థానానికి మించి జరుపబడుతుంది. అతని కళకు, చిరకాలం జీవించండి" అని కమల్ రాశారు.

# 668 కోట్లు.. పోస్ట్ కోవిడ్ లో అతి పెద్ద హిట్!

బాలీవుడ్ వసూళ్ల రికార్డులను తిరగరాస్తోంది షారూక్ ఖాన్ సినిమా లిపఠాన్‌లి. పోస్ట్ కోవిడ్ తర్వాత అయితే ఈ సినిమానే అత్యంత భారీ వసూళ్ల సినిమాగా నిలుస్తోంది. కరోనా లాక్ డౌన్ తెరలు తెరుచుకున్నాకా.. బోలెడన్ని సినిమాలు వచ్చినప్పటికీ ఈ స్థాయిలో వసూళ్లను దక్కించుకున్న సినిమా మరోటి లేదు! పెద్ద హీరోల సినిమాలు రావడం బాక్సాఫీస్ వద్ద సత్తా చూపించలేకపోవడం ఆనవాయితీగా కొనసాగింది. గత ఏడాది భూల్ భులయ్యా, దృశ్యం 2 వంటి సినిమాలు చెప్పుకోదగిన స్థాయి లాభాలను సంపాదించుకున్నాయి. మరోవైపు సౌత్ సినిమాలు బాలీవుడ్ లో సత్తా



చాటుకుంటూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇక బాలీవుడ్ పని అయిపోయిందనేంత స్థాయిలో విశ్లేషణలు సాగాయి. దీనిపై బాలీవుడ్ మూవీ మేకర్లు కూడా వివరణ ఇచ్చుకుంటూ వచ్చారు. బాలీవుడ్ పడిలేచిన కెరటం లా మళ్లీ లేస్తుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేస్తూ వచ్చారు. ఈ పరిస్థితుల్లో షారూక్ సినిమాపై కూడా మరీ భారీ అంచనాలు లేవు! ఈ సినిమా విడుదలకు ముందు రేగిన వివాదాలు దీన్ని వార్తల్లో నిలిపాయి, అంతేకానీ ఈ సినిమా పై అరివీర భయంకర అంచనాలు ఏమీ లేవు. అయినప్పటికీ ఈ సినిమా వసూళ్ల ఊపును అందుకుంది. దీని గ్రాస్ వసూళ్ల మార్కు 668 కోట్ల పై మాటే అని బాక్సాఫీస్ పండితులు అంటున్నారు. ఈ వసూళ్లతో ఈ సినిమా అత్యధిక వసూళ్లను సాధించిన సినిమాల్లో ప్రముఖమైన స్థానాన్ని అందుకుంటోంది. దీని బడ్జెట్ 225 కోట్ల రూపాయలు అని అంచనా. ఇప్పుడు గ్రాస్ వసూళ్ల మార్కుతో ఈ సినిమా బ్రేక్ ఈవెన్ దశను దాటుకుని యశ్ రాజ్ ఫిల్మ్స్ కు లాభాలను అందిస్తూ ఉంది పఠాన్. ఇక డిజిటల్, ఓటీటీ వంటివి కూడా భారీ స్థాయి ధరలే కాబట్టి అవి అదనం. మొత్తానికి బాలీవుడ్ కు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది షారూక్ సినిమా.

# పవన్ పవర్ ఎపిసోడ్ కి సెన్సేషనల్ రెస్పాన్స్.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ లు మొదటిసారిగా స్క్రీన్ షేర్ చేసుకొని వచ్చిన మోస్ట్ అవైటెడ్ ఆహా పవర్ ఎపిసోడ్ ఎట్టకేలకి నిన్న రాత్రి నుంచి స్ట్రీమింగ్ కి వచ్చిన సంగతి తెలిసిందే. దీనితో ఈ అవైటెడ్ ఎపిసోడ్ రికార్డు బ్రేకింగ్ వ్యూస్ తో సెన్సేషనల్ రెస్పాన్స్ ని అందుకోవడం ఆసక్తిగా మారింది. ఇలా మొదలైన ఈ ఎపిసోడ్ హవా అయితే ఇప్పుడు మరో సెన్సేషనల్ రెస్పాన్స్ ని కొల్లగొట్టినట్టుగా ఆహా వారు తెలుపుతున్నారు. ఈ బాప్ ఆఫ్ ఆల్ ఎపిసోడ్స్ గా వచ్చిన ఎపిసోడ్ పేరుకి తగ్గట్టుగానే ఆహా లో ఫాస్టెస్ట్ 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ ని క్రాస్ చేసిన ఎపిసోడ్ గా నిలిచి ఆల్ టైం రికార్డు సెట్ చేసిందట. దీనితో పవన్ తన పని తాను చేసుకెళ్ళిపోతున్నారని చెప్పాలి. ఇక ఏ సాలిడ్ ఎపిసోడ్ ఎలాంటి రికార్డులు సెట్ చేస్తుందో చూడాలి.

# ప్రభాస్ ప్లానింగ్ కరెక్ట్ ?


ఉన్నట్లుండి ఓ గ్యాసిప్. ప్రభాస్–నాగ్ అశ్విన్ ల ప్రాజెక్ట్ కే రెండు భాగాలుగా వస్తుంది అంటూ. ఇప్పటికే ఆదిపురుష్ సలార్ వన్.. సలార్ 2..ఆపై ప్రాజెక్ట్ కె వన్..టూ అంటే ఇక పాపం పీపుల్స్ మీడియా సినిమా ఎప్పటికి రావాలి? ప్రాజెక్టుకు ఎంత అవుతుందో జీతాలకు, వడ్డీలకు అంత అవుతుంది. సరే అది వేరే సంగతి. పైగా తరువాత సిద్దార్థ్ ఆనంద్ సినిమా వుండనే వుంది. 2023 లో రెండు సినిమాలు అనుకుంటే 2024 లో మరో రెండు సినిమాలు అనుకుంటే, 2025 లో ఇంకో రెండు సినిమాలు అన్నమాట. అంటే ప్రభాస్ డైరీ 2026 వరకు ఫుల్. భారీ సినిమాలు, భారీ పెట్టుబడులు, భారీ వ్యయాలతో చేసే సినిమాలు చకచకా విడుదలైతేనే మంచిది. కానీ ప్రభాస్ తన కెరీర్ ను సీరియస్ గా తీసుకుంటున్నారా అన్నది అనుమానం. రాజమౌళి బిల్డ్ చేసిన అద్భుతమైన ఇమేజ్ ప్రభాస్ స్వంతం. 2019లో సాహు..2022 లో రాధేశ్యామ్. రెండు సినిమాలు పూర్తి స్థాయి విజయాలు సాధించలేదు. కానీ ప్రభాస్ కు బలమైన, అపారమైన ఫ్యాన్ బేస్ వుంది. అలాంటపుడు చకచకా ఏడాదికి ఓ సినిమా చేసుకుంటే వేరు. అలా కాకుండా, ఓ భాగమా..రెండు భాగాలా అన్నది క్లారిటీ లేకుండా అరడజను సినిమాలు ఒకేసారి కొంచెం కొంచెం వాయిదాల పద్ధతిలో పూర్తి చేయాలని అనుకోవడం సరైనదేనా అన్నది ప్రభాస్ నే ఆలోచించాలి. ప్రభాస్ లెవెల్ స్టార్ ఇలా ఇన్ని సినిమాలు వారం..వారం షెడ్యూలు లెక్కన సినిమాలు చేయడం ఆయన దగ్గర మాత్రమే కనిపిస్తుంది. ఇలా చేసే మరో హీరో అది కూడా ప్రభాస్ రేంజ్ హీరో కనిపించరు. నిజానికి ఆదిపురుష్, సలార్, ప్రాజెక్ట్ కె మూడూ ప్రామిసింగ్ సినిమాలే. కానీ చకచకా ఫినిష్ చేసి విడుదల చేయాల్సి వుంది. సలార్ రెండు భాగాలు అన్నారు. కానీ అధికారికంగా ఇప్పటి వరకు ప్రకటించలేదు. ఫస్ట్ పార్ట్ నే ఇంకా పూర్తి కాలేదు. మరి రెండో భాగం ఎప్పుడో?ఇప్పుడు ప్రాజెక్ట్ కె



రెండు భాగాలు అంటున్నారు. ఆ సినిమా అసలు సగం కూడా పూర్తి కాలేదు. మరి రెండు భాగాలు ఎప్పుడో? రెండు భాగాలు అంటే ఆ స్క్రిప్ట్ వేరు. బాహుబలికి మాత్రమే సాధ్యమైంది. ఇప్పుడు పుష్పకు సాధ్యం కావచ్చు. కానీ సినిమా ఎప్పటికీ పూర్తి కావడం లేదని, రెండు భాగాలు చేసి, ఒక భాగం ముందు వదిలేసి, కమర్షియల్ గా డబ్బులు చేసుకోవచ్చు. నిర్మాత హ్యాపీ నే. కానీ వన్ బై వన్ రెండు భాగాలు వస్తే ఒకలా వుంటుంది. లేకపోతే వేరుగా వుంటుంది. ఈ మధ్యలో వేరే సినిమా వస్తే ఒకలా వుంటుంది. లేదంటే మరోలా వుంటుంది. ఇలా తికమకగా సినిమాలు ప్లాన్ చేయడం కన్నా వన్ బై వన్ సినిమాలు చేస్తూ వెళ్తే అది వేరుగా వుంటుంది. కానీ ఇక్కడ ప్లాన్ చేసేది ప్రభాస్ నే. మరెవరు కాదు. అందుకే ఆయన కెరీర్ కు ఆయనదే బాధ్యత. ఇది కరెక్ట్ నా కాదా అన్నది కాలమే చెప్పాలి.

# విజయ్ ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పిన సమంత

ఖుషి.. విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న సినిమా. ఫస్ట్ టైమ్ అతడి సరసన సమంత హీరోయిన్ గా నటిస్తోంది. అయితే కొన్నాళ్లుగా ఈ సినిమా షూటింగ్ జరగడం లేదు. దీనికి కారణం సమంత. తీవ్రంగా అనారోగ్యం పాలైన సమంత కెమెరాకు దూరమైంది. దీంతో ఆమె ఎప్పుడు కోలుకొని, ఎప్పుడు సెట్స్ పైకి వస్తుందా అని విజయ్ ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురుచూడసాగారు. మొత్తానికి సమంత కోలుకుంది. ఇక సెట్స్ పైకి రావడమే ఆలస్యం అనుకున్న టైమ్ లో విజయ్ ఫ్యాన్స్ కు షాకిచ్చింది. కోలుకున్న తర్వాత ఆమె ఖుషి సినిమా స్టార్ట్ చేయలేదు. సరికదా, అమెజాన్ కు కమిటైన



ఓ వెబ్ సిరీస్ చేయడానికి రెడీ అయింది. ఇవాళ్టి నుంచి ఆ సిరీస్ షూట్ కూడా మొదలైంది. తను మళ్లీ సెట్స్ పైకి వచ్చిన విషయాన్ని సమంత వెల్లడించింది. తన కొత్త వెబ్ సిరీస్ లుక్ ను కూడా రివీల్ చేసింది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ రియాక్ట్ అయ్యారు. మరి 'ఖుషి సంగతేంటి' అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమంత వెంటనే రియాక్ట్ అయింది. ఖుషి సినిమా షూటింగ్ లేట్ అవుతున్నందుకు ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పిన సమంత, త్వరలోనే ఆ సినిమా షూటింగ్ స్టార్ట్ అవుతుందని తెలిపింది. ఆ వెంటనే విజయ్ దేవరకొండ కూడా రియాక్ట్ అయ్యాడు. సమంత పునరాగమనం కోసం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నామంటూ ట్వీట్ చేశాడు. కొన్ని రోజుల కిందట ఖుషి దర్శకుడు శివ నిర్వాణ స్పందించాడు. అతి త్వరలోనే సెట్స్ పైకి వస్తామంటూ ప్రకటించాడు. ఇప్పుడు సమంత కూడా డేట్ చెప్పకుండా 'అతి త్వరలో' అంటూ ముగించింది.

# విజయ్ సరసన మరోసారి రష్మిక!

విజయ్ దేవరకొండ–రష్మిక అంటే ఫ్యాన్స్ కు క్రేజీ జంట. డియర్ కామ్రేడ్ తరువాత ఈ జంట మళ్లీ కలిసి తెర మీద కనిపించలేదు. ఇద్దరూ మంచి స్నేహితులే అయినా ఎవరి సినిమాలు వారు చేసుకుంటున్నారు. ఇలాంటి నేపథ్యంలో ఇద్దరినీ మళ్లీ మరోసారి జంటగా తెరమీదకు తీసుకువచ్చే ఆలోచనలు సాగుతున్నాయి. ఇద్దరు నిర్మాతలు ఈ ఆలోచన చేస్తున్నారు. గీత గోవిందం నిర్మించిన బన్నీ వాస్ మళ్లీ అదే మ్యాజిక్ రిపీట్ చేయాలనుకుంటున్నారు. అదే టోటల్ టీమ్ తో గీత గోవిందం సీక్వెల్ ప్లాన్ చేయాలన్నది ఆలోచన. ఈ మేరకు కథ వండుతున్నారు. డిస్కషన్లు సాగుతున్నాయి. ఇదిలా వుంటే జెర్సీ దర్శకుడు గౌతమ్ తిన్ననూరి డైరక్షన్ లో మరో సినిమా సెట్ మీదకు వెళ్లడానికి సిద్దంగా వుంది సితార సంస్థ సినిమా. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరు అన్నది ఇంకా ఫిక్స్ కాలేదు. రష్మిక అయితే ఎలా వుంటుంది అనే ఆలోచన అక్కడా వుంది. అయితే దానికి హీరో విజయ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావాల్సి వుంది. దుబాయ్ నుంచి తిరిగి వచ్చిన తరువాత ఏ విషయం ఫిక్స్ చేస్తారని ఆగారు. ఒకటి రెండు రోజుల్లో రష్మిక వుంటుందా? వేరే హీరోయిన్ నా? అన్నది ఫైనల్ అవుతుంది. సమంత–విజయ్ సినిమా ఖుషీ సినిమా ప్రస్తుతం సెట్ మీద వుంది. దాని తరువాతే ఈ సినిమా వుంటుంది.



స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY
SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989